RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 10 మార్చ్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:236

# నగరంలోని చెరువులన్నింటినీ పునరుద్ధరించుకుందాం

## రేవంత్ రెడ్డి





**కూకట్ పల్లిప్రజాబలం ప్రతినిధి** కూకట్ పల్లి నల్ల చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి హోదాలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కూకట్ పల్లికి రావడం సంతోషంగా ఉంది.

రాజకీయాలకు అతీతంగా మల్కాజ్ గిరి పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా

రాజకీయాలతో సంబంధం లేకుండా అభివృద్ధి, సంక్షేమం ముందుకు తీసుకెళ్లడమే మా విధానం

చెరువుల పునరుద్ధరణకు పూనుకున్నప్పుడు ఎంతమంది ఎన్ని ఆరోపణలు, విమర్శలు చేసినా మౌనంగా భరించా

నల్ల చెరువు అభివృద్ధిని చూసాక ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూస్తే నాకు ఆ విమర్శలు ఆశీర్వాదంగా మారినట్లు కనిపిస్తోంది

పేదవాడిని ఇబ్బంది పెట్టడం, ఇండ్లు కూలగొట్టడం ప్రభుత్వ ఉద్దేశం కాదు.

వరదలు వచ్చినపుడు ముంపు బాధితులుగా మిగలకూడదు అనేది మా తపన.

చెరువులు, నాలాలను ఆక్రమించుకున్న వారికి నా సూచన ఒక్కటే.. మీకు న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

పునరుద్ధరించిన చెరువుల వద్ద మహిళలకు స్టాల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తాం

చిన్నారుల కోసం చెరువుల ఒడ్డున ఆటస్థలాలు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది.

నగరంలోని చెరువులన్నింటినీ పునరుద్ధరించుకుందాం

దేశంలో మహానగరాలు సమస్యలతో సతమతమవుతున్నాయి.

అందుకే మన నగరంలో ప్రకృతిని కాపాడుకుని చెరువులను పునరుద్ధరించుకుందాం

మూసీ నది ప్రక్షాళన చేసుకుందాం

కోర్ అర్బన్ రీజియన్ లో ఉన్న చెరువులన్నీ పునరుద్ధరించుకుందాం, నాలాల ఆక్రమణలు తొలగించుకుందాం, రోడ్ల విస్తరణ చేపడుదాం..

ఒక మంచి నగరంగా హైదరాబాద్ నగరాన్ని తీర్చి దిద్దుకుందాం

అభివృద్ధికి నిధులు ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం..

అభివృద్ధిని అడ్డుకోకండి.. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ అభివృద్ధి చేసుకోలేం

ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తెండి.. తల తాకట్టు పెట్టైనా నిధులు ఇచ్చే బాధ్యత నాది

కష్ట కాలంలో ఈ ప్రాంత ప్రజలు నన్ను నిలబెట్టారు.

నన్ను నిలబెట్టిన మీ కోసం అభివృద్ధి చేయడానికి వెనకాడను. మీ సహకారంతో నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతా

# శాసనసభలో ఏ చర్చకైనా సిద్ధం: మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్: ఈనెల 16వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్షనేత కేసీఆర్‌తో సహా బిఆర్ఎస్ శాసనసభ్యులందరూ హాజరుకావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అసెంబ్లీ హాజరై అడిగే ప్రతి ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సోమవారం సచివాలయంలో తనను కలిసిన విలేకరులతో మంత్రి గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ శాసనసభ్యులు సభకు వచ్చి తమ వాదనలు వినిపిస్తే, ప్రతి విషయానికి సాక్ష్యాధారాలతో సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కానీ, ప్రతిపక్షం ప్రజా సమస్యలను పక్కన పెట్టి, వారి సొంత ఎజెండాతో సభకు వస్తున్నారని అన్నారు

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలోని ఇండ్ల నిర్వాసితులందరికీ ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ విషయంపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని దాని ప్రకారం త్వరలో అక్కడి అర్హులందరికీ ఇంటి పట్టాతోపాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం ఎప్పుడూ పేదవాడి పక్షానే ఉంటుందని మరోమారు స్పష్టం చేశారు.

బిఆర్ఎస్ విమర్శల పై

ORR పక్కన సంబంధం లేని క్రషర్ నాదని పిచ్చి కుక్కలు చాలా మొరుగుతున్నాయి, నాపై మొరిగే కుక్కను ఏ గొలుసుతో కట్టేయాలో నాకు తెలుసు.. ఆ క్వారీ నాదని చిల్లర ఆరోపణలు చేస్తున్నారు, నాకు క్రషర్ నడిపే ఓపిక లేదు..అది నా క్రషర్ కాదు

బిఆర్ఎస్ నేతలు చెబుతున్నది తిరుమల క్రషర్, వేస్ట్ క్రష్ చేసి సప్లై చేసే లైసెన్స్ వారికి ఉంది.. ఆ క్రషర్ కంపెనీ మా కంటైనర్ తీసుకువెళ్ళింది.. దాని పై ఉన్న పేరును తొలగించినట్లు ఉన్నారు.. దానిని పట్టుకుని పిచ్చి వాగుడు వాగుతున్నారు.. నా పై పిచ్చి మాటలు మాట్లాడుతున్న వారికి అసెంబ్లీలో గట్టిగా సమాధానం చెబుతాను" అంటూ బిఆర్ఎస్ నాయకుల విమర్శలపై తీవ్రంగా స్పందించారు.

# గవర్నర్ కు ఘనంగా వీడ్కోలు





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిది** మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , కుటుంబ సభ్యులకు బేగంపేట ఎయిర్ పోర్ట్ లోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాను అందజేసి వీడ్కోలు పలికారు.

# స్పీకర్ పై అవిశ్వాసం......



న్యూఢిల్లీ, మార్చి 9, (న్యూస్ పల్స్) దేశంలో ఎండలు ముదురుతున్నట్లే.. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు అధికార విపక్షాల మధ్య రాజకీయ వేడిని మరింత పెంచనున్నాయి. ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో స్పీకర్ ఓం బిర్లా పై అవిశ్వాస తీర్మానం,బడ్జెట్ చర్చలు, డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లు సహా ఇతర బిల్లులపై చర్చలు జరగనున్నాయి. మొదటి విడతలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం, 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం,రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ, బడ్జెట్ ఆమోదం జరిగింది. తొలిసారి లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మా.. ప్రధాని ప్రసంగం లేకుండానే ఆమోదం పొందింది.

భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం,మాజీ ఆర్మీ చీఫ్ నారావణే ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తక వివాదం, ప్రతిపక్ష నేతను మాట్లాడనీయకుండా స్పీకర్ అడ్డుకోవడం,లోక్ సభ నుంచి 8 మంది ఎంపీల సస్పెన్షన్, ప్రధాని మోదీ పై విపక్ష మహిళా ఎంపీల దాడి ఆరోపణలు, స్పీకర్ పై విపక్ష ఎంపీల అవిశ్వాస తీర్మానం తో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. విపక్ష సభ్యులు ఇచ్చిన నోటీసు ప్రకారం.. కాంగ్రెస్ ఎంపీలు ముహమ్మద్ జావేద్, కె.సురేశ్, మల్లు రవి ముగ్గురు ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. స్పీకర్ ఓం బిర్లా పక్షపాత ధోరణి చూపుతున్నారని, నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర విపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదనీ, మహిళా విపక్ష ఎంపీలపై అనుచిత ఆరోపణలు చేశారనీ ప్రజా సమస్యలు లేవనెత్తినందుకు 8 మంది విపక్ష ఎంపీలను పూర్తి సమావేశానికి సస్పెండ్ చేశారనీ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే అధికార పార్టీ బీజేపీ,ఎన్డీఏ సభ్యులు మాజీ ప్రధాన మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినా ఎలాంటి చర్య తీసుకోలేదని వివాదాస్పద విషయాల్లో బహిరంగంగా అధికార పార్టీకి మద్దతిచ్చారని విపక్షాలు మండిపడుతున్నాయి. స్పీకర్ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం లేదని 118 మంది విపక్ష ఎంపీలు లోక్ సభ సెక్రటరీ జనరల్‌కి ఫిబ్రవరి 10 తేదీన అవిశ్వాస తీర్మానం ఇచ్చారు. తీర్మానంలో స్పీకర్ ఇకపై సభలో అన్ని పార్టీల నమ్మకాన్ని కోల్పోయారనీ స్పీకర్ పక్షపాత వైఖరి సభ్యుల హక్కులను దెబ్బతీస్తోందనీ సభ సాఫీగా నడవకుండా చేస్తోందనీ ఆరోపించారు..రాజ్యాంగం ఆర్టికల్ 94 సి ప్రకారం.. తీర్మానం ప్రవేశపెట్టడానికి కనీసం 50 మంది సభ్యులు నిలబడి మద్దతు తెలపాలి. దీనికి అనుగుణంగా అవిశ్వాస తీర్మానంపై చర్చ, ఓటింగ్ జరుగుతుంది. స్పీకర్ చర్చలో పాల్గొని ఓటు వేయవచ్చు కానీ అధ్యక్షత వహించలేరు. ఆయన అధికార పార్టీ సభ్యుల మధ్య కూర్చోవచ్చు. కానీ ఓం బిర్లా ఈ అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు.

అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చిన తరువాత నిబంధనల ప్రకారం 14 రోజులకు సమయం పూర్తయినందున అవిశ్వాస తీర్మానం అంశాన్ని పార్లమెంట్ లిస్ట్ ఆఫ్ బిజినెస్ లో చేర్చారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మూడు రోజులపాటు పార్లమెంట్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. అవిశ్వాస తీర్మానంపై చర్చకు 10 గంటలకు పైగా సమయం కేటాయించారు. స్పీకర్ తొలగింపు ప్రక్రియను ఆర్టికల్ 94సి లో స్పష్టంగా పొందుపరిచారు. దాని ప్రకారం అవిశ్వాస తీర్మానం సాధారణ మెజారిటీతో నెగ్గితే స్పీకర్ ఉద్వాసనకు గురవుతారు. అవిశ్వాస తీర్మానం కోసం నోటీసివ్వడంతో ఈ ప్రక్రియ మొదలవుతుంది. రాజ్యాంగ పదవులు, సంస్థలను అగౌరవపరచడంలో కాంగ్రెస్ పాత్రను హైలైట్ చేయాలని బీజేపీ, ఎన్డీఏ ఎంపీలు నిర్ణయించారు. స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించడం,ప్రతిపక్ష నేతను మాట్లాడనియకపోవడం,ఎంపీల సస్పెన్షన్,బిజెపి ఎంపీలకు అనుకూలంగా స్పీకర్ వ్యవహరించిన అంశాలను కాంగ్రెస్,విపక్ష ఎంపీలు లేవనెత్తనున్నారు.స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చకు సభకు ప్యానెల్ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్, డీఎంకే,ఆర్జేడీ,వామపక్షాలు,శివసేన, ఎన్సిపీ, తృణమూల్ కాంగ్రెస్ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వనున్నాయి. స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందాలంటే లోక్ సభ సంఖ్యాబలంలో సభకు హాజరైన వారిలో సగానికి పైగా ఎంపీలు తీర్మానానికి మద్దతు తెలపాలి. అయితే ప్రస్తుతం ఎన్డీఏకు బలమైన మెజారిటీ ఉండటంతో తీర్మానం ఆమోదం పొందే అవకాశం లేదు. ఇటీవల కోటా ఎయిర్ పోర్టు శంకుస్థాపన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పీకర్ ఓం బిర్లాను అత్యంత నిష్పక్షపాతంగా, గౌరవప్రదంగా, సభను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.స్పీకర్‌పై ఇప్పటికే దాకా మూడుసార్లు అవిశ్వాస తీర్మానాలు పెట్టినా, రెండుసార్లు ఓటింగ్ దాకా వచ్చినా అవి వీగిపోయాయి. ఓటింగ్‌కు హాజరైన ఎంపీలలో సగానికంటే ఎక్కువ ఓట్లు అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉండటం వల్ల తీర్మానం వీగిపోయింది. గతంలో స్పీకర్లు జీవీ మౌలాంకర్ (1954), హుకుంసింగ్ (1966), బలరాం జాఖడ్ (1987)పై విపక్షాలు అవిశ్వాస తీర్మానాలిచ్చినా అవి వీగిపోయాయి.స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం పాస్ కావాలంటే రాజ్యాంగం ఆర్టికల్ 94(ఇ) ప్రకారం సభలో హాజరైన, ఓటు వేసిన సభ్యులలో సాధారణ మెజారిటీ సగానికంటే ఎక్కువ అవసరం. అంటే అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందాలంటే 273 మంది మద్దతు అవసరం ప్రస్తుతం ఇండియా బ్లాక్ మొత్తం బలం సుమారు 234 సీట్లు విపక్షాలు అన్నీ ఓటు వేసినా మెజారిటీని దాటలేవు దీంతో తీర్మానం వీగిపోయే అవకాశమే ఎక్కువ. అధికార ఎన్డీఏ బలం సుమారు 293 సీట్లుగా ఉంది. దీనికి తోడు ఎన్డీఏ లో లేని పార్టీలు వైసీపీ, శిరోమణి అకాలీదళ్, స్వతంత్ర ఎంపీల మద్దతు కలిస్తే అధికార పక్షం బలం 300 పై మార్కుకు చేరుతుంది. ఎన్డీఏకు బలమైన సంఖ్యాబలం ఉండటంతో స్పీకర్ ఓం బిర్లా ఆయన స్థానంలో కొనసాగే అవకాశమే ఎక్కువగా ఉంది

# ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు: మంత్రి వివేక్ వెంకటస్వామి

## 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఐటీఐలో ఆధునిక కోర్సులు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్, తేదీ : 09.03.2026తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లో నూతన స్వల్పకాలిక కోర్సులను రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఎన్‌సీ మెషిన్ ఆపరేషన్, రోబోటిక్స్, ఈవీ టెక్నాలజీ, 2డి మరియు 3డి ప్రొడక్ట్ డిజైనింగ్ వంటి ఆధునిక కోర్సులను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఆధునిక నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, అధికారులు, ట్రైనర్లు పాల్గొన్నారు. ఏటీసీ మరియు ఐటీఐ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ఈ ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన యువత అందుబాటులో లేరని అనేక పరిశ్రమలు చెబుతున్నాయని, అందుకే ఇండస్ట్రీలకు అవసరమైన స్కిల్ సెట్స్‌పై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏటీసీలు, ఐటీఐలు భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన నిపుణులను తయారు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.

నేటి ప్రపంచంలో ఒక్క నైపుణ్యం సరిపోదని, యువత మల్టీ స్కిల్డ్ ఉంటేనే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఏటీసీల నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా విధానం ఉండాలని ప్రిన్సిపాల్స్‌కు సూచిస్తున్నామని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచంతో పోలిస్తే వ్యవసాయ రంగంలో మన ఉత్పాదకత తక్కువగా ఉన్నందున అగ్రి అలైడ్ సెక్టార్‌లో నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

జీనోమ్ వ్యాలీ ప్రాంతంలోని పరిశ్రమల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్కడి పరిశ్రమలకు అవసరమైన కోర్సులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు.

విద్యార్థులు జీవితంలో విజయాన్ని సాధించాలంటే క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి ఉండాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

అదేవిధంగా టామ్‌కామ్ ద్వారా విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా శిక్షణ అందిస్తున్నామని, విదేశాల్లో మెరుగైన వేతనాలతో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఏటీసీల నుంచి ఇప్పటికే పలువురు విద్యార్థులు ఉద్యోగాల్లో చేరుతున్నారని, భవిష్యత్తులో జిల్లాల వారీగా జాబ్ మేళాలు కూడా నిర్వహించనున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు.

ప్రజాబలం

10 మార్చ్ 2026 మంగళవారం

# ఉచితాల వరదలో విజయ్...

తమిళనాడు రాజకీయాల్లో దళపతి విజయ్ తన తమిళగ వెట్రి కళగం పార్టీ ద్వారా ప్రకటిస్తున్న ఉచితాల వరద ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి స్టాలిన్ అమలు చేస్తున్న పథకాలకు రెట్టింపు ప్రయోజనాలు కల్పిస్తామన్న ఆయన హామీలు అటు ఆకర్షణీయంగా కనిపిస్తున్నా, ఇటు విమర్శలకు పదును పెడుతున్నాయి. విజయ్ అనుసరిస్తున్న ఈ వ్యూహం రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. ఒకవైపు ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నా, మరోవైపు ఆయన రాజకీయ పరిణతిని ఇది ప్రశ్నార్థకం చేస్తోంది.కనీసం వార్డు మెంబర్‌గా కూడా అనుభవం లేని విజయ్, నేరుగా ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసి ఇలాంటి భారీ హామీలు ఇవ్వడంపై మేధావి వర్గాల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పరిపాలనా అనుభవం సున్నా అయిన వ్యక్తి, రాష్ట్ర ఖజానాపై పడే వేల కోట్ల భారాన్ని ఎలా మేనేజ్ చేస్తారనేది ప్రధాన ప్రశ్న. స్టాలిన్ ప్రభుత్వం ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు కష్టపడుతుంటే, విజయ్ అంతకు రెట్టింపు ఇస్తాననడం అసాధ్యమైన హామీ గా ప్రజలు భావించే ప్రమాదం ఉంది. ఇది ఆయనను ఒక 'సీరియస్ పొలిటీషియన్ గా కాకుండా, కేవలం ఓట్ల కోసం ఆశ చూపే సినిమా గ్లామర్ నేతగా ముద్ర వేసే అవకాశం ఉంది.విజయ్ పార్టీపై యువతలో ఉన్న ప్రధాన ఆశ మార్పు . దశాబ్దాలుగా ద్రవిడ పార్టీల మధ్య నలిగిపోతున్న తమిళనాట ఒక కొత్త రాజకీయ సంస్కృతి వస్తుందని ఆశించిన వారికి, ఈ ఉచితాల ప్రకటనలు తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి. ఇతర రాజకీయ నాయకులలాగే విజయ్ కూడా ఉచితాలనే నమ్ముకోవడం వల్ల, ఆయన ప్రత్యేకత ఏముందనే ప్రశ్న తలెత్తుతోంది. మార్పు కోరుకునే ఓటర్లు కేవలం డబ్బు లేదా వస్తువుల కోసం ఓటు వేయరు. వారు వ్యవస్థాగత మార్పును కోరుకుంటారు. ఈ క్రమంలో విజయ్ తనకున్న యూత్ ఐకాన్ ఇమేజ్‌ను కోల్పోయి, పాతతరం రాజకీయాలనే పునరావృతం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారమే పరమావధిగా ఆయన దేనికైనా తెగిస్తున్నారనే సంకేతాలు వెళ్తున్నాయి. కేవలం గెలవడమే లక్ష్యంగా ఇలాంటి హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నిధులు లేవు అనే సాకుతో చేతులెత్తేస్తారేమో అన్న భయం సామాన్యుల్లో కలగడం సహజం. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి బలమైన క్యాడర్ ఉన్న పార్టీలను ఢీకొట్టాలంటే ఈ మాత్రం షో ఉండాలని విజయ్ వర్గం వాదిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఆయన మాటల్లోని నిజాయితీని ఎంతవరకు నమ్ముతారన్నదే ఇక్కడ అసలు పాయింట్. తమిళ రాజకీయాల్లో ఉచితాలు అనేవి గెలుపు గుర్రాలుగా మారిన చరిత్ర ఉంది. అందుకే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టకూడదనే పట్టుదలతో ఆయన పథకాల వరద పారిస్తున్నారు. అయితే, సినిమా స్క్రిప్ట్ లాగా హామీలు ఇవ్వడం సులభం కానీ, బడ్జెట్ అంకెలను సరితూచడం కష్టమనే నిజాన్ని ఆయన త్వరలోనే గ్రహించాల్సి ఉంటుంది.తమిళనాడు రాజకీయాల్లో అధికారంలో వాటా ఇస్తామంటూ సరికొత్త ప్రకటనతో సంచలనం సృష్టించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. డీఎంకే వంటి బలమైన పార్టీని ఎదుర్కోవడానికి ఇతర పార్టీలతో కూటమి కట్టాలని ఆయన చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. తన మొదటి బహిరంగ సభలోనే మిత్రపక్షాలకు రెడ్ కార్పెట్ పరిచిన విజయ్ ఆఫర్‌పై తొలత కాంగ్రెస్, వీసీకే వంటి పార్టీలు ఆసక్తి చూపినప్పటికీ అవేవీ డీఎంకే కూటమిని వీడలేదు. ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి తన మిత్రపక్షాలకు సీట్ల సర్దుబాటులో కొంత వెసులుబాటు కల్పించి వారు బయటకు వెళ్లకుండా కట్టడి చేయడంలో విజయం సాధించారు. దీంతో ప్రస్తుతం విజయ్ రాజకీయ క్షేత్రంలో ఒంటరి పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ డీఎంకే లేదా అన్నాడీఎంకే కూటముల్లో స్థిరపడటంతో టీవీకే భవిష్యత్తుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం పన్రుట్టి రామచంద్రన్ వంటి కొద్దిమంది మద్దతు తప్ప విజయ్‌కు బలమైన రాజకీయ అండ లభించలేదు. యువత , తొలిసారి ఓటు వేసే వారిపైనే ఆయన కొండంత ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు విజయ్ వ్యక్తిగత జీవితం చుట్టూ ముసురుతున్న వివాదాలు కూడా ఆయన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. ఆయన భార్య సంగీత విడాకుల పిటిషన్ దాఖలు చేయడం , అందులో పేర్కొన్నఅంశాలనుప్రత్యర్థిపార్టీలు ఇప్పటికే అస్త్రాలుగా మలుచుకుంటున్నాయి. ఎన్నికల సమయంలో ఈ వ్యక్తిగత ఆరోపణలు ఓటర్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

## నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

### పెంబి బ్లాకు ప్రగతిపై సెమినార్ వేదికగా ప్రసంగం.




**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషితో పెంబి ప్రగతి సాధ్యమైందని వెల్లడించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా, సోమవారం జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో జిల్లా కలెక్టర్ అభిలాష పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమం కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు.

విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర మౌళిక సదుపాయాల కల్పనలో చేసిన కృషి, తద్వారా సాధించిన ప్రగతి వివరాలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెంబి అభివృద్ధిలో ఎదురైన సవాళు, చేపట్టి చర్యలు సెమినార్ లో వెల్లడించారు.

ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలు, గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాల నివారణ, రోగాల నిర్ధారణ, నివారణ, భూసార పరీక్షల నిర్వహణ, అక్షరాస్యత, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపు, మౌళిక సదుపాయాల మెరుగు, తదితర అంశాల్లో అద్భుత ప్రగతి సాధించినట్లు కలెక్టర్ వివరించారు.

స్థానిక ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషివల్ల పెంబి బ్లాకు ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ గా పయనించిందని సంతోషం వ్యక్తం చేశారు.

కాగా పెంబి బ్లాకులో చేపట్టిన కార్యక్రమాలకు గాను, నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ కు నిర్మల్ జిల్లా ఎంపికయ్యింది. తెలంగాణ నుంచి కేవలం రెండు జిల్లాలు మాత్రమే ఎంపికవ్వడం మన జిల్లాకు గర్వకారణం. పెంబి బ్లాకు విజయ ఖ్యాతి మరోసారి చాటిచెప్పేందుకు ఈ నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ వేదికయ్యింది. పెంబి బ్లాక్ అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులకు, ప్రజలకు మరొకసారి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## భక్తులతో కిటకిటలాడిన భీమేశ్వర ఆలయం

### స్వామివారిని దర్శించుకున్న 45,851 మంది భక్తులు





**ప్రజాబలం దినపత్రిక వేములవాడ మార్చి -09** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి భక్తులు కోడె మొక్కులు, అభిషేకాలు, అన్న పూజలు, కుంకుమ పూజలు నిర్వహించి వివిధ మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 3:50 గంటల వరకు స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 45,851గా నమోదు అయింది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, క్యూలైన్లు, ఇతర అవసరమైన సౌకర్యాలను ఆలయ అధికారులు కల్పించారు.ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో, అవసరమైన చోట్ల శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులను నియమించారు.

## క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హాజరైన మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, శాట్స్ ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు.

అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చ

ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం

గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడంతోపాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన సీఎం.

నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం

డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం.

ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించిన ముఖ్యమంత్రి.

నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను ఆదేశించిన సీఎం.

## పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాల్సిందే.

***తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి***

ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని అభినందిస్తున్నా

మనం ఎక్కడున్నామో తెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుంది.

అందుకే ఈ రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై విశ్లేషించుకున్నాం

ఛాలెంజ్ లు రెండు రకాలు.. ఒకటి టెక్నికల్ ఛాలెంజ్, రెండోది అడాప్టివ్ ఛాలెంజ్

రిసోర్సెస్, సమయాన్ని కేటాయిస్తే టెక్నికల్ ఛాలెంజ్ ను అధిగమించవచ్చు

కానీ... అడాప్టివ్ ఛాలెంజ్ విషయంలో ఎదురైన సమస్య లోతును అర్థంచేసుకోవాలి..

ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలి

రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండకూడదనే తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నాం

పెట్టుబడులను ఆకర్షించడానికి ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2100 కి.మీ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణించుకుంటున్నాం.

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం

దేశంలో ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారింది

ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు నగరంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి

ముంబై, చెన్నై నగరాలు వరదలతో సతమతమవుతున్నాయి

అలాంటి మెట్రోపాలిటన్ నగరాల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉంది

ఏ సమస్య వచ్చినా ప్రజలు మొట్టమొదట సహాయం కోసం ఎదురు చూసేది పోలీసుల కోసమే

ఒకప్పుడు తీవ్రవాదం ఒక సమస్యగా ఉండేది..

ఇందుకోసం ఆక్టోపస్, గ్రేహౌండ్స్ లాంటి వ్యవస్థలు తీసుకొచ్చారు.

అవినీతిని నిరోధించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు

ఫిజికల్ క్రైమ్ నిరోధించేందుకు ఇప్పటి వరకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం

కానీ ఇప్పుడు నేర స్వరూపమే మారిపోయింది

సైబర్ క్రైమ్ పెరిగిపోతున్న ఈ రోజుల్లో మన సిస్టం ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది.

సాంకేతిక నైపుణ్యం ఉన్న అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉంది.

ఉన్న సిబ్బంది, అధికారులను అప్ గ్రేడ్ చేసుకోకపోతే నేరాలను నిరోదించలేరు

రిట్రీట్ కార్యక్రమం ద్వారా మీ సమస్యలను గుర్తించి విశ్లేషించుకున్నారు

సమస్య ఏమిటో గుర్తిస్తే 50 శాతం సమస్య పరిష్కారం అయినట్లే

సైబర్ క్రైమ్, నార్కోటిక్స్, రిక్రూట్ మెంట్, ఇతర అంశాలకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి మీరు కొన్ని ప్రతిపాదనలు అందించారు

సమస్యల పరిష్కారానికి మీరు అందించిన ప్రతిపాదనలపై విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

ఇందుకోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తాం..

మీ ప్రతిపాదనలపై కమిటీలో విశ్లేషించి చట్టం రూపంలో మా ముందుకు తీసుకురండి

సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుంటుంది.

పోలీస్ శాఖలో సిబ్బంది రేషనలైజేషన్ చేసుకుని జనాభా ప్రాతిపదికన పోలిసింగ్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి.

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలి

పోలీస్ శాఖలో ఉద్యోగులు ఆటో మోడ్ కు వెళితే సమాజానికి అత్యంత ప్రమాదకరం

ఇతర శాఖల్లా పోలీస్ శాఖలో ఆటో మోడ్..

ఆటో ప్రమోషన్ ఉండదు.

పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాల్సిందే.

అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది.

మీ పనితీరు ఆధారంగానే పోస్టింగులు ఉంటాయి.

ప్రతీ ఏటా డిసెంబరులో రిట్రీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసునేలా ప్రణాళిక రూపొందించుకోండి

బడ్జెట్ ప్రవేశపెట్టకముందే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటే అవసరమైన నిధులను బడ్జెట్ లో కేటాయించుకోవచ్చు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి(ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బిక్నూరు మండలం అంతంపల్లి గ్రామంలో పల్లెప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

బిక్నూర్ మండలం, అంతంపల్లి గ్రామం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం బిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కల పెరుగుదల, నిర్వహణ పనులను ఆయన సమీక్షించారు.



పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలు బాగా పెరిగేలా ప్రతిరోజూ నీరు పోయడం, పిచ్చిమొక్కలను తొలగించడం, చుట్టూ శుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు చేయడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవి చెట్లుగా ఎదిగే వరకు నిరంతరంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ ప్రజలు , ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలను కాపాడాలని ఆయన కోరారు.

అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని కలెక్టర్ ఆరా తీశారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో dlpo శ్రీనివాస్, వార్డు మెంబర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్ , స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు , ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో అర్జీదారులనుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.




కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి( జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 97 దరఖాస్తులు

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ సంబంధిత, సంక్షేమ పథకాలు , ఇతర సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్ లకు దరఖాస్తులు సమర్పించారు.



ప్రతి దరఖాస్తును కలెక్టర్ ఓపికగా స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు అందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజల సమస్యలను ప్రాధాన్యత గా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలం లో పాల్గొనాలని, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని పరిశుభ్రత లో జిల్లాను ముందుంచాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యం లో ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) మండల పంచాయతీ అధికారులు (ఎంపీవోలు)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను (Solid Waste) తొలగించడం, ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం , వాటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే పల్లె ప్రకృతి వనాలలో ఉన్న సదుపాయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అన్ని సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను సందర్శించి, నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తూ వాటిలో పాల్గొనాలని సూచించారు.

నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు రోజువారీ నివేదికను (Daily Report) నిర్దేశించిన ఫార్మాట్‌లో సంతకాలతో సమర్పించాలని ఆదేశించారు.

జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు నిర్దేశించిన ఫార్మాట్‌లో సమాచారాన్ని సేకరించి, సకాలం లో జిల్లా పంచాయతీ అధికారుల కార్యాలయానికి సాఫ్ట్ కాపీతో పాటు సంతకాలతో కూడిన హార్డ్ కాపీని సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేసి, పరిశుభ్రత పరంగా జిల్లాను ముందుండేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్,కేటీఆర్ పైన సకల జనుల సమ్మె సమయంలో నమోదైన ఓ కేసును కొట్టివేసిన నాంపల్లి కోర్టు.

ఈ సందర్భంగా ఈ కేసును వాదించే బీఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు జక్కుల లక్ష్మణ్ మాట్లాడుతూ 2009 నుండి తెలంగాణ ఉద్యమ కేసులు వాదిస్తున్నానని కేసీఆర్ రైలు రోకో కేసుతో పాటు సకల జనుల సమ్మె కేసును చూస్తున్నానని,ఉద్యమ న్యాయవాదిగా కేసీఆర్ సార్ సకల జనుల సమ్మె కేసు కొట్లాడడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

2011 సమయంలో బంజారాహిల్స్ పోలీసులు సకల జనుల సమ్మె పిలుపులో భాగంగ కేసీఆర్, కేటీఆర్,పద్మారావు,శంబీపూర్ రాజు,దాసోజీ శ్రవణ్,కోదండా రామ్ మరికొందరిపైన నమోదైన కేసును నాంపల్లి కోర్టు క్లోజ్ చేయడం జరిగింది.

# ప్రధాన మంత్రి - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐ.ఏ.ఎస్




కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి( సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రధాన మంత్రి - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూTGREDCO ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమ లో భాగంగా పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపల్ పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు.

మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి 5 సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు.

మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని , ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్-రెవెన్యూ .వి. విక్టర్, ACLB మధుమోహన్ , జిల్లా ప్రజా సంబంధాల అధికారి వాెవీ. తిరుమల, TGREDCO జిల్లా మేనేజర్ జు. రమణ, AFO జగదీప్ రామ్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక డ్రైవ్: జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో బాగంగా సోమవారం కలెక్టరేట్ లో పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక డ్రైవ్ ను ఆయన ప్రారంభించారు.

కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో శానిటేషన్ నిర్వహించారు.



అనంతరం కలెక్టరేట్ లోని డిపిఆర్ఓ, ట్రెజరీ, ఆర్డీఓ, సిపిఓ కార్యాలయాలను సందర్శించి అధికారులకు పారిశుధ్యం, ఫైల్ ల నిర్వహణ పై. పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సత్వరమే పరిష్కరించడమే ఈ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రతిరోజూ అధికారులు కనీసం ఒకటి నుండి రెండు గంటల సమయాన్ని తమ కార్యాలయ ప్రాంగణాల శుభ్రతకు కేటాయించాలని ఆదేశించారు. కార్యాలయాల్లో పేరుకుపోయిన పాత సామాన్లు, విరిగిన ఫర్నీచర్, స్క్రాప్‌ను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేశారు. కార్యాలయాలు లోపల, వెలుపల ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కేవలం శుభ్రతకే పరిమితం కాకుండా, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యాలయాల్లో ఫైళ్లను ఇక్కడక్కడ పడేయకుండా రికార్డు రూముల్లో లేదా రాక్స్‌లో పద్ధతిగా అమర్చాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత కాలపరిమితి ముగిసిన ఫైళ్లను డిస్పోజ్ చేయాలని, ముఖ్యమైన ఫైళ్లను భద్రపరచాలని సూచించారు. పెండింగ్ ఫైళ్లను నిర్ణిత గడువులోగా క్లియర్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రానున్న ఐదు రోజుల్లో పురోగతిని తానే స్వయంగా పర్యవేక్షిస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్ శ్వేత, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బ్రిడ్జ్ పనులను యుద్ధప్రతిపదికన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి: రైల్వే బ్రిడ్జ్ నిర్మాణల పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక ఓవర్, అండర్ రైల్వే బ్రిడ్ నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులకు స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్ తో కలిసి ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రిడ్జ్ నిర్మాణంలో ఇప్పటివరకు జరిగిన పనులను వివరాలపై సమీక్షించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. శాఖల మధ్య ఎటువంటి సమన్వయ లోపం లేకుండా పనులు సాగాలని,

నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

ఆదిలాబాదు శాసన సభ్యులు మాట్లాడుతూ.. బ్రిడ్జ్ పనులు ఆలస్యం కావడం వల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని పనుల వేగాన్ని పెంచాలని కోరారు. పనులకు సంబంధించి నిధుల కొరత లేకుండా చూస్తామని వివరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, ల్యాండ్ సర్వే ఏడి ప్రభాకర్, మున్సిపల్, రైల్వే, రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇంజనీరింగ్ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.










హైదరాబాద్, మౌలాలి ఏరియాలో పీపుల్ ఎంపవర్మెంట్ సొసైటీ తరుపున "peers" చిల్డ్రన్స్ హోమ్ లో ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రామ్ సొసైటీ మెంబరయినా శ్రీనివాస్ ఈ ప్రోగ్రామ్ కీ డోనార్స్ విశాలాక్షి గారు W/శ్రీ శ్రీనివాస్ గారు విశాలాక్షి గారి తండ్రి గారు వెంకటరమణ మూర్తి గారి జ్ఞాపకార్థం సందర్భంగా చిల్డ్రన్స్ హోంలో ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ ప్రోగ్రామ్ కీ సొసైటీ కమిటీ మెంబెర్స్ ఫౌండర్ j. Mary Florence, Nagalaxmi, Jayam Sujatha, Sarala Devi Tadiparthy, Seenu Konduri srinivas, Cpr. Murthy , "peers" ఫౌండర్ కుమార్ ఈ ప్రోగ్రామ్ లో పాల్గొని ఈ ప్రోగ్రామ్ ని సక్సెస్ ఫుల్ చేసారు.

# భూజాన వేసుకొని నడిపించిన బొత్స

విజయవాడ, మార్చి 8, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీ పరిస్థితి విచిత్రంగా మారింది. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒకవైపు, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరో వైపు అన్నట్టుగా వ్యవహారం సాగుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల సమయంలో జగన్ అనుసరిస్తున్న తీరు సొంత పార్టీ క్యాడర్‌లోనే తీవ్ర అసహనానికి దారితీస్తోంది. రాష్ట్రంలో కీలకమైన చర్చలు జరుగుతున్నప్పుడు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయంలో జగన్ రెడ్డి ఏపీలో ఉండకుండా బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితం కావడం ఆయన పలాయన వాదానికి నిదర్శనమని సొంత పార్టీ వారే తేల్చేస్తున్నారు.అధినేత లేని లోటును భర్తీ చేస్తూ, మండలిలో ప్రభుత్వాన్ని ఢీకొట్టడంలో బొత్స సత్యనారాయణ అసలైన 'ఫైటర్'అనిపించుకున్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరినప్పటికీ, కోలుకున్న వెంటనే నేరుగా సభకు వచ్చి అధికార పక్షంపై విరుచుకుపడటం బొత్సలోని రాజకీయ పట్టుదలను చాటిచెబుతోంది. ఒకవైపు వయసు, మరోవైపు అనారోగ్యం ఉన్నా సరే.. బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ఆయన చూపుతున్న చొరవ ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల్లో హాట్ టాపిక్ అయింది. అధినేత రారు.. సీనియర్ నేత అస్వస్థతలోనూ పోరాడుతున్నారు అనే చర్చ క్యాడర్‌లో బలంగా వినిపిస్తోంది.అసెంబ్లీకి వెళ్లడం ఇష్టం లేక, కూటమి సర్కార్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనో జగన్ రెడ్డి బెంగళూరుకు వెళ్లిపోవడం ఆయన రాజకీయ చేతకానితనాన్ని' సూచిస్తోంది. ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన కనీస బాధ్యతను కూడా గాలికొదిలేసి, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం కావడం కార్యకర్తలను నిరాశకు గురి చేస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం దెబ్బలు తింటున్న వారు, కేసులపాలవుతున్న వారు.. తమ నాయకుడు ఇలా పారిపోతుంటే ఎవరి కోసం పోరాడాలని ప్రశ్నించుకుంటున్నారు. జగన్ లోపించిన ధైర్యం, బొత్సలో స్పష్టంగా కనిపిస్తుండటంతో నాయకత్వ మార్పు గురించిన అంతర్గత చర్చలు మొదలయ్యాయి.రాజకీయాల్లో ఓటమి సహజం, కానీ ఓటమి తర్వాత మైదానం విడిచి పారిపోవడం నాయకత్వ లక్షణం అనిపించుకోదు. జగన్ రెడ్డి ఒకవైపు బెంగళూరులో విశ్రాంతి తీసుకుంటుంటే, బొత్స సత్యనారాయణ ఆసుపత్రి బెడ్ నుంచి వచ్చి సభలో గర్జిస్తున్నారు. ఈ పరిణామాలు వైఎస్ఆర్‌సీపీలో జగన్ పట్టు కోల్పోతున్నారనే సంకేతాలను ఇస్తున్నాయి. పార్టీ ఉనికిని కాపాడటానికి ఒక సీనియర్ నేత ప్రాణాలకు తెగించి పోరాడుతుంటే, వారసత్వంగా వచ్చిన అధికారాన్ని కాపాడుకోలేక జగన్ చేస్తున్న పలాయన ప్రదర్శన పార్టీని పాతాళానికి తొక్కేసే ప్రమాదం ఉంది.

## వెన్నెలను మైమరిపించే విద్యుత్ కాంతుల్లో ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

తిరుపతి, 2026, మార్చి 09 ఒంటిమిట్టలోని పవిత్రక్షేత్రమైన శ్రీ కోదండరామస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఈ నెల మార్చి 26వ తేదీ నుండి వైభవంగా ప్రారంభంకానున్న నేపథ్యంలో, భక్తుల హృదయాలను పరవశింపజేసేలా విద్యుత్ అలంకరణలను టిటిడి అత్యంత వైభవంగా చేపట్టింది. వెన్నెలకన్నా వెలుగొందే దీప కాంతులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసరింపజేయనున్నాయి.ఒంటిమిట్ట ఆలయం పరిసరాలు, టిటిడి భవనం, వాహన మండపం, ప్రధాన కూడళ్లు, అలాగే ఒంటిమిట్ట నుండి మాధవవరం వరకు ఏర్పాటు చేస్తున్న అద్భుత విద్యుత్ అలంకరణలు భక్తులను మంత్ర ముగ్ధులను చేయనున్నాయి. పండుగ వాతావరణాన్ని మరింత మధురంగా మార్చుతూ బ్రహ్మోత్సవాల వైభవాన్ని కొత్త ఎత్తులకు చేర్చేలా ఈ ఏర్పాట్లు సాగుతున్నాయి.ఆలయం లోపల మరియు వెలుపల ప్రాంతాలు, నాలుగు మాడ వీధులు, పుష్కరిణి, కార్ పార్కింగ్ ప్రాంతం, ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలు, కల్యాణ వేదిక తదితర ప్రాంతాలు రాత్రివేళల్లో రజత కాంతులతో మెరిసిపోతూ బ్రహ్మోత్సవాలకు అపూర్వమైన శోభను చేకూర్చనున్నాయి.బ్రహ్మోత్సవాల సందర్భంగా చిన్న, మధ్య, పెద్ద పరిమాణాల్లో సుమారు 60కు పైగా అద్భుత ఇల్యూమినేషన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు

# తెరపైకి బీసీ రిజర్వేషన్ అంశం

విజయవాడ, మార్చి 9, కర్ణుడు పెళ్ళికి సవాలక్ష కారణాలు అన్నట్టు మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది దారుణంగా దెబ్బతీసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని. దశాబ్దాల చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్లో పట్టాదారు పాసుపుస్తకాలపై ముఖ్యమంత్రి ఫోటో వేసుకోవడం ఎప్పుడూ లేదు. కానీ తొలిసారిగా జగన్మోహన్ రెడ్డి ఫోటో వేయడంతో ప్రజల్లో ఒక రకమైన అభద్రతాభావం ఏర్పడింది. దానిని హైలెట్ చేసుకుంటూ ముందుకు సాగింది కూటమి. ప్రజల్లో బలమైన చర్చ జరిగేందుకు పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. ప్రజల్లోకి ఆ అంశం బలంగా వెళ్లడం.. బాహాటంగా వ్యతిరేకించడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ ఓటమి ఎదురైంది. ముఖ్యంగా తటస్తులు, ఏ పార్టీతో సంబంధం లేని వారు కూడా ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను దారుణంగా వ్యతిరేకించారు. జగన్మోహన్ రెడ్డి పై ఉన్న భయంతో కూటమి పార్టీలకు ఓటు వేశారు.అయితే ఇప్పుడు సీన్ మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చింది. గతంలో కూటమి పట్టుకున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మాదిరిగా.. కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని పట్టుకోవాలని చూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ కూటమి పట్టు చిక్కడం లేదు. దీంతో ఎంతవరకు కాపు రాజకీయం, అంబటి రాంబాబు లాంటి వారిపై కేసులతో ఇబ్బంది పెడుతున్నారని.. వైసీపీ నేతలను అరెస్టు చేస్తున్నారని.. రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లే బలమైన ఆయుధాన్ని మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టుకోలేకపోతోంది. ఇది నిజంగా ఆ పార్టీకి లోటు. అయితే అధికారపక్షంగా ఉన్న కూటమి ఎన్నికలకు అవసరమైన ప్రచార అస్త్రాలను ఇప్పటికే సంపాదించుకుంది. వాటితోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తోంది.టీటీడీ లడ్డు తయారీకి సంబంధించి నెయ్యి కల్తీ వ్యవహారం.. వచ్చే ఎన్నికల వరకు సజీవంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నెయ్యి కల్తీ జరిపారు అన్నది ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. కానీ ఎంతవరకు ప్రభుత్వ పెద్దలు చెప్పినట్టు జంతు కొవ్వు కలపలేదు కదా అని ప్రశ్నిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ పామాయిల్ తో కూడిన రసాయనాలతో నెయ్యి తయారు చేశారని.. అసలు పాలతో తయారుచేసిన నెయ్యి కాదని సిట్ తేల్చింది. ఎంతవరకు జంతు కొవ్వు అన్న ఆరోపణ చేశారు కాబట్టి.. అందులో కలపలేదని సిట్ తేల్చింది కాబట్టి తామేదో బయటపడ్డామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ వైసీపీ హయాంలో తప్పు జరిగిందని మెజారిటీ ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని భావిస్తోంది కూటమి. వచ్చే ఎన్నికల్లో ఇదొక ప్రచార అస్త్రంగా మారుతుందని భావిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని హిందుత్వవాదంతో వచ్చే ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తోంది కూటమి. అందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటుంది. ప్రస్తుతం వివిధ పీఠాధిపతులు, హిందూ మతానికి చెందిన పెద్దలు మీడియా ముందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. ఏకంగా చిన్న జీయర్ స్వామి లాంటివారు అమరావతిని మార్చాలని కొందరు ప్రయత్నించారని.. భగవంతుడే కాపాడుకున్నాడంటూ వ్యాఖ్యానించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. హిందుత్వవాదం ఎక్కడ వినిపిస్తే అక్కడ బిజెపి అనుబంధ సంస్థలు వాలిపోతాయి. ఇప్పుడు కేంద్రంలో బిజెపి నేతృత్వంలో ప్రభుత్వం పవర్ఫుల్ గా ఉంది. కచ్చితంగా వచ్చే ఎన్నికల నాటికి హిందుత్వవాదం అనేది ఏపీలో కచ్చితంగా ప్రభావం చూపుతుంది.మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశం అనేది కూటమికి ఒక ప్రచార అస్త్రంగా మారనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 32 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి ప్రజల్లోకి బలంగా వెళ్లనుంది కూటమి. 2021లో వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పుడు బీసీ రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చిక్కింది. కానీ ఆ పని చేయలేదు. పైగా బీసీ వాదంతో ముందుకెళ్లిన జగన్మోహన్ రెడ్డిని దారుణంగా ఓడించారు బీసీలు. ఇప్పుడు రిజర్వేషన్లు ఖరారు చేయడం ద్వారా బీసీలను శాశ్వతంగా తనవైపు ఉంచుకోవాలని కూటమి బావిస్తోంది. మరోవైపు మద్యం కుంభకోణం కేసును సైతం చివరి వరకు తీసుకెళ్లేందుకు కూటమి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు సగం మాత్రమే దర్యాప్తు జరిగిందని స్వయంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. తద్వారా ఇదో ఎన్నికల అస్త్రంగా మారనుంది. ప్రతిపక్షానికి అవసం ౯మైన ఎన్నికల అస్త్రాలు సమకూరుతాయి. కానీ ఏపీలో మాత్రం అందుకు విరుద్ధంగా అధికార పక్షానికి చిక్కడం విశేషం.

# దానం పై వేటు... పక్కా ?



హైదరబాద్, మార్చి9, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటీషన్ పై విచారణ ముగిసింది. స్పీకర్ గడ్డం ప్రసాదరావు తీర్పును రిజర్వ్ చేశారు. ఈరోజుతో అనర్హత ఎమ్మెల్యేల పిటీషన్లపై విచారణ ముగిసింది. మొత్తం పది మంది ఎమ్మెల్యేలు తమ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి మారినట్లు బీఆర్ఎస్ వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఇప్పటి వరకూ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాదరావు తీర్పు చెప్పారు. ఇక కడియం శ్రీహరి, దానం నాగేందర్ విషయంలోనే తీర్పు చెప్పాల్సి ఉంది. అయితే కడియం శ్రీహరి విషయంలో ఏమో గాని దానం నాగేందర్ పై మాత్రం ఖచ్చితంగా అనర్హత వేటు పడే అవకాశాలున్నాయని చెబుతున్నారు.దానం నాగేందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా అందుకు సిద్ధమయినట్లే సమాచారం. సుప్రీంకోర్టులో కేసు ఉన్నందున దానం నాగేందర్ విషయంలో అనర్హత వేటు పడటం ఖాయమన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తుంది. సాంకేతికంగా ఆధారాలుండటం వల్లనే దానం నాగేందర్ అనర్హత వేటు నుంచి తప్పించుకోలేరని న్యాయ నిపుణులు కూడా చెబుతున్నారు. 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ పార్టీకి మద్దతుదారుగా నిలిచారు. అయితే మిగిలిన ఎమ్మెల్యేలు కూడా కండువాలు కప్పుకున్నప్పటికీ వారికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం మాత్రం ఇవ్వలేదు. దానం నాగేందర్ విషయం మాత్రం డిఫరెంట్.ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాత్రం బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచి 2024 లోజరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో దానం నాగేందర్ సాంకేతికంగా కాంగ్రెస్ లో చేరినట్లేనని న్యాయనిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. అందుకే తొలి నుంచి దానం నాగేందర్ ఒక్కరిపై వేటు పడే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతుంది. మరొకవైపు ఇప్పటికే హైదరాబాద్ నగరంలో కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన నేపథ్యంలో ఖైరతాబాద్ కు కూడా ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మాత్రం రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. అయితే అనర్హత వేటుపడినా ఆరునెలల్లో ఉప ఎన్నిక జరగాల్సి ఉంటుంది. అయితే స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది

# చండూరు లో 5 కె రన్

నల్గొండ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా ఈరోజు చండూర్ మున్సిపల్ పట్టణంలో 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం, మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, తాసిల్దార్ రమాకాంత్,వార్డు కౌన్సిలర్లు అధికారులు యువతీ, యువకులు పాల్గొన్నారు.

# స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ మూసివేత..

## భారంగా మారుతున్న ఆయిల్

న్యూఢిల్లీ, మార్చి 9, ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం రోజు రోజుకూ తీవ్రం అవుతోంది. అందరూ ఊహించినట్లుగానే యుద్ధం ప్రారంభం అయిన వెంటనే ఇరాన్ ఆర్ముజ్ జలసంధి మూసివేసింది. ఇక యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎవరూ ఊహించని విధంగా ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడి చేపట్టింది. ఈ పరిణామాలు ఆయిల్ సంక్షోభానికి దారితీస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. షేర్ మార్కెట్లను కుంగదీస్తున్నాయి.ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ బలగాలు మోహరించిన ఈ సంకీర్ణ జలమార్గం ప్రపంచ చమురు రవాణాలో 20% భాగస్వామి. రోజుకు 20 మిలియన్ బ్యారెళ్లు, సంవత్సరానికి 500 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్యం ఆగిపోయింది. వెడల్పు కేవలం 32 కిమీతో పరిమితమైన సంధి ఇప్పుడు ప్రమాదకర ప్రాంతంగా మారింది.యుద్ధం తర్వాత ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడి చేసింది. మొదట ఖతార్‌ను టార్గెట్ చేసింది. ఆ దేశంలోని రాస్ లఫాన్ పారిశ్రామిక కేంద్రంపై ఇరాన్ క్షిపణి దాడి చేయడంతో ఖతార్ గ్యాస్, చమురు కార్ఖానాలను నిలిపివేసింది. ప్రపంచ ఎల్ఎన్జీ సరఫరాలో 20% ఈ దేశం బాధ్యత వహిస్తుంది. ఆసియా మార్కెట్‌లకు 82% ప్రభావం. దీంతో ఇంధన ధరలు ఐరోపాలో 54%, ఆసియాలో 39% ృపెరిగాయి.ఖతార్ నుంచి 42% ఇంధనం భారత్‌కు సరఫరా అవుతుంది. అయితే భారత్ 5 వారాల నిల్వలతో తాత్కాలిక ఊపిరి పీల్చుకుంటోంది. శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాలు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నాయి. చైనాకు కూడా భారీ నష్టం. దీర్ఘకాలంలో ఇంధన ధరలు, దిగుమతి ఖర్చులు పెరిగి ఆర్థిక ఒత్తిడి తీవ్రమవుతుంది.సరుకు పడవలు, ఓడలు ఆగిపోవడంతో అంతర్జాతీయ వాణిజ్యం దెబ్బతింది. స్టాక్ మార్కెట్లలో క్షీణత, ఎనర్జీ రంగాల్లో అస్థిరత పెరిగాయి. ఇరాన్ వ్యూహం ప్రపంచ దేశాలను అమెరికా వ్యతిరేక ఒత్తిడికి దోహదపడుతోందిఈ సంక్షోభం ఆయిల్ ధరలను రెట్టింపు చేస్తూ ద్రవ్యోల్బణాన్ని రేకెత్తించవచ్చు. గల్ఫ్ మిత్రదేశాల ఉత్పత్తి పునరుద్ధరణకు వారాలు పట్టవచ్చు; ఇది పర్యటక, ఉత్పాదక రంగాలను ప్రభావితం చేస్తుంది. భారత్ వంటి దేశాలు వైవిధ్యీకరణ ప్రణాళికలను వేగవంతం చేయాలి.

# 22 ఏళ్ల ప్రేమకు పెళ్లి...



చెన్నై, మార్చి 9, (న్యూస్ పల్స్) విజయ్, త్రిష.. ఇప్పుడు వీరిద్దరి గురించే దేశ వ్యాప్తంగా చర్చ నడుస్తోంది . తన అభిమానిని పెళ్లి చేసుకున్నప్పటికీ.. ఆమె ద్వారా ఇద్దరు పిల్లలు కలిగినప్పటికీ.. విజయ్ త్రిష కు క్లీన్ బౌల్డ్ అయిపోయాడు. చివరికి తన భార్యను వదులుకొని త్రిషకు సరెండర్ అయిపోయాడు. ప్రేమ పెళ్లి చేసుకున్న విజయ్.. తన భార్యను ఎందుకు వద్దనుకున్నాడు.. త్రిషతో అతడికి రిలేషన్ ఎలా మొదలైంది? అది చివరికి ఎలా బలపడింది.. సహజీవనం వరకు ఎలా దారితీసింది.. ఈ ప్రశ్నలకు సమాధానమే ఈ కథనం.తెలుగులో మహేష్ బాబు నటించిన ఒక్కడు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాను తమిళంలో రీమేక్ చేయాలని దర్శకుడు ధరణి అనుకున్నాడు. ముందుగా విక్రం హీరోగా.. జ్యోతిక హీరోయిన్గా పెట్టి ఈ సినిమా తీద్దాం అనుకున్నాడు. కానీ అప్పటికి విక్రం డేట్స్ ఖాళీగా లేవు. జ్యోతికది అదే పరిస్థితి . ఒకానొక దశలో ఈ ప్రాజెక్టు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో విజయ్, త్రిష ద్వారా ఈ సినిమాను రూపొందించాలని ధరణి అనుకున్నాడు. ధరణి విజయ్ ని అప్రోచ్ కావడం.. త్రిష కు కథ చెప్పడంతో.. వారిద్దరూ ఓకే అన్నారు. అలా గిల్లి సినిమా పట్టాలెక్కింది.2004లో ఏప్రిల్ నెలలో గిల్లి సినిమా విడుదలైంది.. ఈ సినిమా విజయ్ కెరియర్ మొత్తాన్ని మరోవైపు తీసుకెళ్లింది. సెల్వ రాఘవన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ వంటి వారు అద్భుతమైన సినిమాలు తీస్తున్నారు. సూర్య, విక్రమ్ వంటి వారు సిల్వర్ స్క్రీన్ మీద అదరగొడుతున్నారు. కెరియర్లో తీవ్రమైన పోటీ ఎదుర్కొంటున్న విజయ్ కి గిల్లీ ఒక సంజీవని మాదిరిగా నిలిచింది.గిల్లి సినిమాలో విజయ్ కబడ్డీ క్రీడాకారుడిగా నటించాడు. ప్రకాష్ రాజ్ ముత్తిపాండిగా.. అతడు ప్రేమించే యువతిగా త్రిష అద్భుతమైన హావభావాలు ప్రదర్శించారు. ఈ సినిమాలో ప్రకాష్ రాజ్ " చెల్లం" అనే పేరుతో చెప్పే డైలాగ్ కు ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ ఉందంటే మాములు విషయం కాదు. ఏ సినిమాలో "అప్పడి పోడు" పాట దేశవ్యాప్తంగా సృష్టించిన రికార్డులు అన్ని ఇన్ని కాదు..ఈ సినిమా షూటింగ్ సమయంలోనే విజయ్, త్రిష మధ్య సాన్నిహిత్యం ఏర్పడిందని.. అది కాస్త ప్రేమకు దారి తీసిందని సినీ విశ్లేషకులు చెబుతుంటారు. ఆ తర్వాత వీరిద్దరూ తిరుపాచి, అతీ, కురువి వంటి సినిమాలలో నటించారు. ఇక ఇటీవల లియో అనే సినిమాలో వీరిద్దరూ నటించారు. వాస్తవానికి త్రిష కొన్ని సంవత్సరాల క్రితం ఓ వ్యాపారవేత్తతో ఎంగేజ్మెంట్ చేసుకుంది. ఆ తర్వాత అది క్యాన్సిల్ అయిపోయింది. దానికి విజయ్ కారణమని తమిళ అభిమానులు చెబుతుంటారు . ఇప్పుడిక తమ బంధాన్ని బహిరంగంగానే విజయ్ వ్యక్తం చేశాడు. అంతేకాదు తన భార్యతో విడాకులు సెటిల్మెంట్ చేసుకోవడానికి ఏకంగా 250 కోట్లు ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ విజయ్ త్రిష 2004లో గిల్లి సినిమా ద్వారా ఏ స్థాయిలో అయితే ప్రభంజనం సృష్టించారో.. 22 సంవత్సరాల తర్వాత కూడా అదే స్థాయిలో మీడియాలో ప్రముఖంగా కనిపిస్తూ ఉండడం గమనార్హం.

# అజార్ కు పదవీ గండం



హైదరబాద్, మార్చి 9 అజహరుద్దీన్ ను హడావుడిగా మంత్రిని చేశారు. ఆరు నెలల్లో ఎమ్మెల్యేగానో ఎమ్మెల్సీగానో ఎంపిక కావాలి. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ వద్ద దానికి సంబంధించిన ప్లాన్ ఏ లేదా ప్లాన్ బీ ఏదీ ఉన్నట్లుగా కనిపించడం లేదు. మంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత గవర్నర్ కోటాలో ఆయన పేరును ఎమ్మెల్సీకి సిఫారసు చేశారు. విషయం కోర్టులో ఉండటంతో.. ఇంత వరకూ గవర్నర్ నిర్ణయం తీసుకోలేదు. పైగా కొత్త గవర్నర్ వస్తున్నారు. ఆయన కూడా నిర్ణయం తీసుకోకపోతే అజహర్ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.మైనారిటీ కోటాలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజహర్, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల లోపు ఏప్రిల్ 30, 2026 నాటికి అసెంబ్లీ లేదా కౌన్సిల్ సభ్యుడిగా ఎంపిక కావాల్సి ఉంది. ఈ ప్రక్రియలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కులు ఆయన మంత్రి పదవిని సందిగ్ధంలో పడేశాయి.అజహరుద్దీన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తూ ప్రభుత్వం గతంలోనే సిఫారసు చేసింది. అయితే, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన పేర్లను గవర్నర్ తిరస్కరించడంపై దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉండటంతో, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అజహర్ నియామకంపై నిర్ణయం తీసుకోలేకపోయారు. ఇప్పుడు కొత్త గవర్నర్ రాకతో ఈ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతానికి గవర్నర్ కోటానే ప్లాన్ ఎగా భావిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్ వద్ద ప్లాన్ బిపై స్పష్టత లేకపోవడం పార్టీ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ఒకవేళ కోర్టు తీర్పు ప్రతికూలంగా వస్తే, ఎమ్మెల్యే కోటాలో ఉన్న ఎమ్మెల్సీలలో ఒకరిని రాజీనామా చేయించి ఆ స్థానంలో అజహర్‌ను పంపే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే, సిట్టింగ్ ఎమ్మెల్సీలు ఎవరైనా తమ పదవిని వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం వంటి ప్రత్యామ్నాయాలు చర్చకు వచ్చినా, అక్కడ ఎన్నికల నిర్వహణకు సమయం సరిపోదు.రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న మరో ఆసక్తికరమైన చర్చ ఏమిటంటే.. ఒకవేళ ఏప్రిల్ 30లోగా ఎమ్మెల్సీ పదవి దక్కకపోతే, అజహర్ మంత్రి పదవికి రాజీనామా చేసి, మళ్ళీ ఒకటి రెండు రోజుల తర్వాత తిరిగి ప్రమాణ స్వీకారం చేయడం. దీనివల్ల ఆయనకు మరో ఆరు నెలల గడువు లభిస్తుంది. అయితే, ఇలా చేయడం వల్ల ప్రభుత్వం తీవ్రమైన విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది. పైగా, సుప్రీంకోర్టు గతంలో ఇటువంటి పదే పదే ప్రమాణ స్వీకారాలను తప్పుబట్టిన ఉదంతాలు ఉండటంతో, ఈ నిర్ణయం తీసుకుంటే పరువు పోయే ప్రమాదం ఉందని సీనియర్లు హెచ్చరిస్తున్నారు. మైనారిటీ ప్రాతినిధ్యం కోసం హడావుడిగా అజహర్‌ను మంత్రిని చేసిన రేవంత్ రెడ్డి సర్కారు, ఇప్పుడు ఆయనను చట్టసభలకు ఎలా పంపాలనే విషయంలో సరైన ప్రణాళిక లేకపోవడంతో చిక్కుల్లో పడింది.

## సోమవారం కొనసాగిన సునీల్ నాయక్ విచారణ

గుంటూరు రఘురామ కృష్ణం రాజు కేసులో విచారణకు ఐపీఎస్ సునీల్ నాయక్ వచ్చారు. సోమవారం కుడా విచారణ కొనసాగింది. హైకోర్టు ఆదేశాల మేరకు 9 వరకు విచారణ కొనసాగనుంది. ఎస్పీ దామోదర్ బృందం అయనను విచారిస్తోంది. తనకు ఎలాంటి సంబంధం లేదని గత కొన్ని రోజులుగా సునీల్ నాయక్ చెబుతున్నట్లు సమాచారం.

# విజయడైరీకి ఏపీ కష్టాలు

## పడిపోయిన నెయ్యి అమ్మకాలు

హైదరబాద్, మార్చి 9, తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా పాడి రైతులకు భరోసాగా, కోట్లాది మంది వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులకు చిరునామాగా వెలుగొందిన 'విజయ' బ్రాండ్ నేడు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. ఒకప్పుడు ప్రభుత్వ రంగ సంస్థగా తిరుగులేని ఆదరణ పొందిన ఈ సంస్థ, ప్రస్తుతం కల్తీ ఆరోపణలు, రాజకీయ వివాదాల సుడిగుండంలో చిక్కుకుని తన ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో మొదలైన ఈ కల్తీ వ్యవహారం, ఇప్పుడు సరిహద్దులు దాటి తెలంగాణలోని విజయ డెయిరీ ప్రతిష్టను కూడా మసకబారుస్తోంది. కేవలం కొందరి స్వార్థం కోసం దశాబ్దాల చరిత్ర కలిగిన ఒక బ్రాండ్‌ను ఫ్రాంచైజీల పేరిట ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడమే ఈ వినాశనానికి మూలకారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయ డెయిరీ కార్యకలాపాలను విస్తరించే క్రమంలో ప్రవేశపెట్టిన ఫ్రాంచైజీ విధానం అక్రమార్కులకు వరంగా మారింది. ప్రభుత్వ పర్యవేక్షణ నామమాత్రంగా మారడంతో, నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేసి కేవలం లాభాలే ధ్యేయంగా ఫ్రాంచైజీలు పనిచేశాయి. ఈ క్రమంలోనే తక్కువ ధరకు లభించే పామాయిల్ లేదా ఇతర జంతువుల కొవ్వులను కలిపిన కల్తీ నెయ్యిని విజయ లేబుల్‌తో మార్కెట్లోకి విడుదల చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం వెలుగులోకి రావడంతో, అప్పట్లో సరఫరా అయిన విజయ నెయ్యి నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ప్రభావం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా, పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోని విజయ ఉత్పత్తుల అమ్మకాలపై కూడా తీవ్ర ప్రభావం చూపింది.తెలంగాణలోని విజయ డెయిరీ ( లాభాల్లో ఉన్నప్పటికీ, ఏపీలో జరిగిన పరిణామాల వల్ల ఇక్కడి వినియోగదారుల్లో కూడా అభద్రతాభావం నెలకొంది. విజయ పాలు లేదా నెయ్యి అంటే కళ్ళు మూసుకుని కొనే ప్రజలు, ఇప్పుడు ఇతర ప్రైవేట్ బ్రాండ్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల మార్కెట్‌లో విజయ ఉత్పత్తుల వాటా క్రమంగా తగ్గుతోంది. అమ్మకాలు పడిపోవడంతో దాని ప్రభావం నేరుగా క్షేత్రస్థాయిలో ఉన్న పాడి రైతులపై పడుతోంది. డెయిరీకి వచ్చే పాల సేకరణ తగ్గడం వల్ల రైతులు తమ పాలను ప్రైవేట్ డైరీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా, సహకార రంగంపై రైతులకు ఉన్న నమ్మకాన్ని సడలిస్తోంది.ఈ మొత్తం వ్యవహారంలో పర్యవేక్షక లోపం స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా ప్రభుత్వ బ్రాండ్ అంటే ప్రజల్లో ఒక రకమైన భరోసా ఉంటుంది. కానీ ఫ్రాంచైజీలకు ప్యాకేజింగ్, తయారీ బాధ్యతలను అప్పగించినప్పుడు, ప్రభుత్వం తరపున నిరంతర తనిఖీలు నిర్వహించడంలో వైఫల్యం చెందారు. కేవలం కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇవ్వడంతో నాణ్యత అనే అంశం అప్రధాన్యంగా మారింది. ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ ముద్రను వాడుకుంటూ కల్తీకి పాల్పడటం అనేది ముమ్మాటికీ వ్యవస్థాగత వైఫల్యమే. రాజకీయ నాయకుల అండదండలతోనే ఇటువంటి అక్రమాలు సాధ్యమవుతాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఇక్కడి దాకా వచ్చిందని విమర్శలు వస్తున్నాయి.ప్రస్తుత తరుణంలో విజయ బ్రాండ్ తన పూర్వవైభవాన్ని సంతృప్తి పరుచుకోవాలంటే సమూలమైన మార్పులు అవసరం. రాజకీయాలకు అతీతంగా, కల్తీకి పాల్పడిన ఫ్రాంచైజీల లైసెన్స్‌లను రద్దు చేయడంతో పాటు, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా తన డెయిరీ ఉత్పత్తుల నాణ్యతను నిరూపించుకోవడానికి అత్యాధునిక ల్యాబ్‌ల ద్వారా ప్రతి బ్యాచ్‌ను పరీక్షించి, ఆ రిపోర్టులను బహిరంగంగా అందుబాటులో ఉంచాలి. సహకార రంగాన్ని కాపాడుకోవడం అంటే కేవలం ఒక సంస్థను కాపాడుకోవడం కాదు, దాని వెనుక ఉన్న లక్షలాది మంది రైతుల జీవనోపాధిని కాపాడటమే. ప్రభుత్వం తక్షణమే స్పందించి గట్టి చర్యలు తీసుకోకపోతే, అద్భుతమైన చరిత్ర కలిగిన విజయ బ్రాండ్ కేవలం ఒక జ్ఞాపకంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# ట్రెండింగ్ బ్రిడ్జిగా సంతోషనగర్ స్టీల్ బ్రిడ్జి

హైదరబాద్, మార్చి 9, హైదరాబాద్ లోని చంచల్‌గూడ టూ సంతోషన్ నగర్ ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు నిర్మిస్తున్న సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్ పూర్తవ్వకముందే తెలుగు రాష్ట్రాల్లో ట్రెండింగ్ బ్రిడ్జిగా వార్తల్లో నిలిచింది. ఒళ్లు గగుర్పొడిచేలా, అత్యంత ప్రమాదకరంగా సాగుతున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులు, సేఫ్టీ లేకుండా బ్రిడ్జ్ పై కార్మికులు చేస్తున్న విన్యాసాలు, అత్యంత బరువైన గిడ్డర్లును బ్రిడ్జిపై తీసుకెళ్తున్న వీడియోలు పెను దుమారం రేపాయి. కార్మికుల ప్రాణాలతోపాటు తేడా వస్తే బ్రిడ్జి క్రింద ప్రయాణిస్తున్న వాహనదారులు తలలు కూడా పుచ్చకాయల్లా పగిలేలా ఉన్నాయంటూ వీడియోలు వైరల్ అయ్యాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం ట్విట్టర్ వేదికగా స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులపై తీవ్ర విమర్శలు చేశారు. సీన్ కట్ చేస్తే ఇప్పుడు బ్రిడ్జ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ముఖ్యంగా గిడ్డర్లు వంటి అత్యంత బరువైన ఇనుప పిల్లర్ల అమరిక రాత్రి వేళల్లో ఎవరి కంట పడకుండా చేసేందుకు నిర్మాణ సంస్థ సిద్ధమైయ్యింది.ఇంతలా వార్తల్లో చక్కర్లు కొట్టిన సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జి, ఇక్కడ స్థానికులకు మాత్రం దశాబ్దాల నాటి కల. సంతోష్ నగర్ టూ సైదాబాద్ మీదుగా చంచల్ గూడ వెళ్లాలంటే కేవలం 3 కిలోమీటర్ల దూరం 30 నుండి 40 నిమిషాలకు పైగా సమయం పట్టేది. అంతలా ట్రాఫిక్ కష్టాలతో ఇక్కడ వాహనదారులు పట్టపగలే చుక్కలు చూసేవారు. ఈ స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయితే కేవలం ఐదే ఐదు నిమిషాల్లో రివ్వుమంటూ దూసుకుపోవచ్చంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ సిటీలో సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్ రెండవ అతి పెద్ద స్టీల్ బ్రిడ్జి కావడం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. సంతోష్ నగర్, యాదగిరి సినిమా థియేటర్ వద్ద నుండి మొదలై, చంచల్ గూడ జైలు దాటే వరకూ 3.8 కిలోమీటర్ల మేర ఈ బ్రిడ్జి నిర్మాణం, మూడు ట్రాఫిక్ సిగ్నల్స్ దాటి, చంచల్ గూడ జంక్షన్ మీదుగా వెళుతుంది. అత్యంత రద్దీగా ఉంటే నల్గొండ ఎక్స్ రోడ్ మీదుగా సంతోష్ నగర్ వైపు వచ్చే వాహనదారులకు ఈ నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ కష్టాలకు మోక్షం లభించినట్లే..650 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ స్టీల్ బ్రిడ్జ్ కు గత బీఆర్ఎస్ హయాంలోనే శంకుస్థాపన చేశారు. నాలుగేళ్ల క్రితమే పనులు ప్రారంభమైనా తీవ్ర జాప్యం జరుగుతోంది. అతి కష్టం మీద నిర్మాణ పనులు ఓ కొలిక్కి వచ్చాయనుకుంటున్న సమయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వార్తల్లోకెక్కింది సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్. ఈ స్టీల్ బ్రిడ్జ్ పూర్తయితే సైదాబాద్ నుండి సంతోషనగర్ వైపు వచ్చే వాళ్లు, ఇక్కడి నుండి చంపాపేట్, సైదాబాద్ వెళ్లాలన్నా మూడు ప్రధాన మార్గాలకు పెద్ద జంక్షన్ కావడంతో ఈ బ్రిడ్జ్ వల్ల ఎంతో ఉపయోగం ఉంటుంది. ఇబ్రహీంపట్నం బస్సులు మిధాని వెళ్లాలన్నా, కోటి వెళ్లాలన్నా ఇదే ప్రధాన రహదారి.సైదాబాద్ లో ఇరుకు రోడ్లు, ఇక్కడ మార్గెట్ కూడా నిత్యం రద్దీగా ఉంటం వల్ల , ఈ బ్రిడ్జి పూర్తయితే 90శాతం ఈ ప్రాంతంలో ట్రాఫిక్ తగ్గిపోతుంది. సంతోష్ నగర్ టూ మలక్ పేట్ ఇప్పుడు 5నిమిషాల్లో వెళ్లిపోతారు. గతంలో గంట సమయం పట్టేది. - విజయేంద్ర రెడ్డి, సంతోష్ నగర్..ఆర్టీసీ బస్సులు, నల్గొండ వెళ్లే వాహనాలు ఈ రహదారి మీదుగా వెళు తుండటంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉంది. రోడ్ క్రాస్ చేసేవాళ్లు అనేసార్లు ప్రమాదాలకు గురవుతున్నారు. స్టీల్ బ్రిడ్జ్ పూర్తయితే చాల ఉపయోగం ఉంటుంది. మలక్ పేట్ , చాధర్ ఘాట్ మార్గాల్లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టినట్లవుతుంది. వివిధ జిల్లాల నుండి వచ్చేవాళ్లకు సైదాబాద్ మార్కెట్ కు రావాలంటే నరకం చూసేవాళ్లు. ఇప్పుడు ఆ పరిస్దితి మారుతుంది.

- ఎం.ఏ. రజాక్, సైదాబాద్..మాధన్నపేట వద్ద విపరీతంగా ట్రాఫిక్ జామ్ అవుతుంది.స్కూల్స్, ఇంజరీరింగ్ కాలేజీలు ఉండటంతో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ స్టీల్ బ్రిడ్జ్ పూర్తయితే చాలా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా సంతోష్ నగర్ నుండి మలక్ పేట్ వెళ్లాలంటే ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడో పూర్తవ్వాల్సిన ఈ బ్రిడ్జ్ నిర్మాణం ఇన్నాళ్లు పట్టింది. సాధ్యమైనంత త్వరగా రాకపోకలు ప్రారంభించాలని కోరుకుంటున్నాము.

# లక్ష్యం మంచిదే.. కానీ వ్యూహంలోనే లోపమా?

హైదరబాద్, మార్చి 9, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రస్తుతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. చెరువుల పరిరక్షణ, మూసీ పునరుజ్జీవం వంటి ఉన్నత లక్ష్యాలతో మొదలైన ఈ ప్రస్థానం, క్షేత్రస్థాయిలో అమలు తీరు, ప్రతిపక్షాల వ్యూహాల వల్ల ప్రభుత్వానికి ప్రతికూలంగా మారుతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తొలుత హైడ్రా ద్వారా హైదరాబాద్‌లోని చెరువుల ఆక్రమణలను తొలగించి ప్రజల ప్రశంసలు పొందింది. అయితే, ఆ తర్వాత పలు విమర్శలు ఎదుర్కొంది. తాజాగా ఖమ్మం జిల్లాలో ఆక్రమణల తొలగింపు, ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కోసం చేపడతారని ప్రచారం జరుగుతున్న కూల్చివేతలు ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. ఆక్రమణలు తొలగించడం చట్టబద్ధమే అయినప్పటికీ, బాధితుల ఆవేదనను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకోవడంలో సఫలమవుతున్నాయి. పేదల ఇళ్లను కూల్చుతున్నారు అనే ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లడం కాంగ్రెస్ వ్యూహాత్మక లోపంగా కనిపిస్తోంది.ఏ ప్రభుత్వానికైనా ఆక్రమణల తొలగింపు అనేది కత్తిమీద సాము వంటిది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రభుత్వం చెబుతున్నా, మానవీయ కోణాన్ని విస్మరించడం వల్ల సామాన్యుల్లో అభద్రతా భావం పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటున్నారనే భావన కలిగితే, అది దీర్ఘకాలంలో ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుంది. ఖమ్మంలోనూ, హైదరాబాద్ మూసీ తీరంలోనూ బాధితుల నిరసనలు ఉధృతం కావడం, వారికి ప్రతిపక్ష నేతలు అండగా నిలవడం ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నది అసలు కంటే కొసరు ఎక్కువ అన్నట్లుగా ఉంది. అంటే, ప్రభుత్వం చేస్తున్న పని కంటే దానిపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారమే ఎక్కువగా వినిపిస్తోంది. ప్రభుత్వం తన ఉద్దేశాలను ప్రజలకు స్పష్టంగా వివరించడంలో వెనుకబడిందనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. కూల్చివేతలకు ముందే పునరావాస ప్యాకేజీలను ప్రకటించి, ప్రజలతో మమేకమై ఉంటే ఇంతటి వ్యతిరేకత వచ్చేది కాదు. కానీ, యంత్రాలతో నేరుగా రంగంలోకి దిగడం వల్ల ప్రతిపక్షాలకు ప్రభుత్వం అస్త్రాలను అందించినట్లయింది. ప్రభుత్వ యంత్రాంగం , రాజకీయ విభాగం మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అధికారులు కేవలం నిబంధనల ప్రకారమే వెళ్తారు, కానీ రాజకీయ నేతలు ప్రజల నాడిని పట్టుకోవాలి. మూసీ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం కంటే, కూల్చివేతల వార్తలే ఎక్కువగా హైలైట్ అవ్వడం ప్రభుత్వ వైఫల్యమే. ముందుముందు కీలక ప్రాజెక్టులు చేపట్టాలంటే ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకోవాలి. కేవలం కూల్చివేతలు అనే ముద్ర పడకుండా, పునర్నిర్మాణం, సుందరీకరణ అనే సానుకూల అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా మెరుగైన పరిహారం ఇచ్చి, వారిని ఒప్పించిన తర్వాతే చర్యలు తీసుకోవడం శ్రేయస్కరం. లేనిపక్షంలో, ఈ కూల్చివేతల వ్యతిరేక ప్రచారం కాంగ్రెస్ ప్రభుత్వానికి భారీ రాజకీయ మూల్యాన్ని మిగిల్చే ప్రమాదం ఉంది.

# అమ్మకానికి పాత వాహానాలు

హైదరబాద్, మార్చి 9 తెలంగాణలో పాతబడిన వాహనాలపై ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. కాలుష్యం పెరగడం, రోడ్లపై ప్రమాదాలు ఎక్కువవడం వంటి సమస్యలకు పాత వాహనాలు ఒక కారణంగా మారుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేసే విధానాన్ని పూర్తిగా మార్చాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు మాన్యువల్‌గా జరిగే తనిఖీలకు బదులుగా పూర్తిగా సాంకేతిక ఆధారిత వ్యవస్థను తీసుకురావాలని తెలంగాణ రవాణాశాఖ ముందుకు వచ్చింది.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. మొత్తం 37 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక స్టేషన్ ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలో అదనంగా మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి కానుంది. ఇప్పటివరకు మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు చేసే తనిఖీలపై అనేక విమర్శలు ఉన్నాయి. కొన్నిసార్లు పూర్తిస్థాయి పరీక్షలు లేకుండానే ఫిట్‌నెస్ పత్రాలు జారీ అయ్యేవని ఆరోపణలు వచ్చాయి. దీంతో రోడ్లపై సరిగా పనిచేయని వాహనాలు తిరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ సమస్యను పూర్తిగా నివారించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.కొత్త విధానంలో వాహనదారులు ముందుగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి సమయాన్ని బుక్ చేసుకోవాలి. ఆ తర్వాత వాహనాన్ని టెస్టింగ్ స్టేషన్‌కు తీసుకెళ్లాలి. అక్కడ అత్యాధునిక పరికరాలతో వాహనాన్ని పరీక్షిస్తారు. అన్ని పరీక్షల్లో వాహనం సరైన ప్రమాణాలు కలిగి ఉందని తేలితే కంప్యూటర్ వ్యవస్థే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తుంది. మొత్తం ప్రక్రియ చాలా తక్కువ సమయంలో పూర్తయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నారు.ఈ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇప్పటికే భారీ నిధులను మంజూరు చేసింది. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.296 కోట్లతో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని నిర్ణయించింది. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ విధానం అమల్లోకి వస్తే వాహనాల తనిఖీల్లో పారదర్శకత పెరగడంతో పాటు రోడ్లపై తిరిగే వాహనాల స్థితి కూడా మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా కాలుష్యాన్ని నియంత్రించడం, ప్రమాదాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ఈ కొత్త వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

# 40 డిగ్రీలు దాటేసిన ఎండలు

ఖమ్మం, మార్చి 9, తెలంగాణలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. నేడు కూడా పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు మండిపోతాయని.. వడ గాలులు వీచే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు.తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి మొ?దటి వారంలోనే నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. భానుడి భగభగలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. పది తర్వాత రోడ్లపైకి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. నేడు (మార్చి 8) హైదరాబాద్ నగరంలో పాటు చాలా జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని చెప్పారు.ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 40 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఆకాశం పూర్తిగా నిర్మలంగా ఉండటం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిని తాకుతుందని.. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తీవ్రమైన ఉక్కపోత, వేడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ సమయంలో బయటకు రాకుండా ఉంటేనే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.తెలంగాణలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఎండ ప్రభావం మరీ ఎక్కువగా ఉండనుందని చెప్పారు. నిజామాబాద్, ఆదిలాబాద్, రామగుండం ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 36 డిగ్రీల మార్కును దాటాయని చెబుతున్నారు. నేడు ఈ జిల్లాల్లో పొడి గాలులు వీచే అవకాశం ఉందని.. ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని చెబుతున్నారు. ఈ మేరకు ఎండ తీవ్రత నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలంటున్నారు.

ఆహారం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని తేలికపాటి త్వరగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని పండ్ల రసాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలంటున్నారు. దాహం వేయకపోయినా తరుచూ నీళ్లు తాగాలని తద్వారా శరీరం డీహైడ్రేషన్‌కు గురి కాదని అంటున్నారు. మసాలా ఫుడ్స్, మద్యం, సిగరెట్లకు దూరంగా ఉండాలని చెబుతున్నారు.

# సైలెంట్ మూడ్ లోకి అసంతృప్తినేతలు

హైదరాబాద్, మార్చి 9, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు ఒక వింతైన, అద్భుతమైన "శాంతియుత" వాతావరణం నెలకొంది. నిన్నటి వరకు గొంతు చించుకుంటూ, రేవంత్ రెడ్డి నిర్ణయాల మీద రచ్చ చేసిన 'ఫైర్ బ్రాండ్' నేతలంతా.. ఇప్పుడు ఎక్కడో లోతైన ధ్యానంలోకి వెళ్ళిపోయారు. రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక్క 'రాజ్యసభ' నిర్ణయంతో, ఈ సీనియర్లందరికీ అకస్మాత్తుగా 'మౌన వ్రతం' పట్టినంత జ్ఞానోదయం కలిగింది!గతంలో కాంగ్రెస్ అంటే "ఢిల్లీ వెళ్లాలి, ఫిర్యాదు చేయాలి, వేచి చూడాలి" అనే సామెత ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తెలంగాణ కాంగ్రెస్ దగ్గరకు వచ్చేసరికి "హైకమాండ్" అంటే సాక్షాత్తు రేవంత్ రెడ్డేనని పార్టీ నేతలందరూ సర్దిపై చేసేసుకున్నారు. వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు పంపి, "ఢిల్లీలో నా మాటే శాసనం" అని రేవంత్ తన మార్క్ పాలిటిక్స్‌తో స్పష్టమైన మెసేజ్ ఇచ్చేశారు. ఇంకేముంది? సీనియర్లందరూ తమ అసమ్మతి ఫైళ్లను అటక మీద పెట్టేసి, ఏసీ గదుల్లో కూర్చొని "రేవంత్ జిందాబాద్" అంటూ కంఠాపాఠం మొదలుపెట్టారు.ఎప్పుడూ ఏదో ఒక సంచలనం సృష్టించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి నేతలు సైతం, ఇప్పుడు "నోరు మెదపకపోవడమే మంచిది" అన్న యోగాసనంలో ఉన్నారు. తెర వెనుక వ్యూహాలు పన్నిన నేతలు కూడా, రేవంత్ చక్రవ్యూహం ముందు తాము కేవలం 'పావులమే' అని గుర్తించినట్టున్నారు. ఇప్పుడు వారికి రెండు ఆప్షన్లే ఉన్నాయి:రేవంత్ పాలనను ఆకాశానికి ఎత్తేస్తూ, మీడియా మైకుల ముందు 'స్తుతి' పాడటం.ఈ రెండింటిలో ఏది ఎంచుకున్నా, వారి రాజకీయ భవిష్యత్తుకు రేవంత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందన్నది లోకల్ టాక్.

ఒకప్పుడు గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు రేవంత్ సారథ్యంలో 'కార్పొరేట్ కంపెనీ'లా మారిపోయింది. టార్గెట్స్ రీచ్ అవ్వండి, లేదంటే ప్రమోషన్లు ఆగిపోతాయ్ అన్నట్టుగా ఆయన డీల్ చేస్తుంటే, సీనియర్లు అవాక్కవుతున్నారు. రేవంత్ రెడ్డి తీసుకుంటున్న దూకుడు నిర్ణయాలకు ఢిల్లీ అధిష్టానం కూడా 'యెస్ బాస్' అనక తప్పడం లేదు.మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్‌లో 'కలహాల' కాలం ముగిసి, 'రేవంత్ శకం' మొదలైంది. అసమ్మతి నేతలు ఇప్పుడు "మాకు అసంతృప్తి లేదు.. కేవలం విశ్రాంతి తీసుకుంటున్నాం" అని చెప్పుకోవడమే ఇప్పుడున్న ఏకైక మార్గం!

# 5 కె రన్ నిర్వహించిన మంత్రి పొన్నం

హుస్నాబాద్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 5 కే రన్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ 5 కే రన్ లో భారీగా పాల్గొన్న విద్యార్థులు , పట్టణ ప్రజలు భారీగా హజరయ్యారు.

మంత్రి పొన్నం మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు కార్యక్రమాలు చేస్తుంది. ఈరోజు 5 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. మనం అనారోగ్యానికి గురి కాకుండా మనం నివసించే ప్రాంతాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గ్రామ పంచాయతీ,నగర పాలక ప్రజా ప్రతినిధులు ఇందులో భాగస్వాయమై ప్రజలను చైతన్యపరచాలి. అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి హుస్నాబాద్ మున్సిపాలిటీ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. హుస్నాబాద్ స్వచ్ఛత కార్యక్రమంలో పాలకవర్గం తీసుకున్న ఏ కార్యక్రమంలో అయినా ప్రజలంతా పాల్గొనాలి. మీరు నివసిస్తున్న ప్రాంతాలు , వార్డుల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు , ఉదయం లేవగానే శారీరక వ్యాయామం చేయాలి. మన ఇళ్లలో పాడైపోయిన టీవీ , ఫ్రిడ్జ్ ,వాషింగ్ మిషన్స్ ఇలా ఈ వ్యర్థాల సేకరించి రీసైక్లింగ్ పంపించాలి. మీ ఇంట్లో వృథాగా ఉన్న వస్తువులు వెంటనే తొలగించాలి... శానిటేషన్ చేయాలి.

హుస్నాబాద్ లో ఉన్న ఖాళీ స్థలాల్లో నీళ్ళు నిల్వ ఉండి దోమల బెడద కు కారణమవుతున్నాయి.. వాటిని నివారించాలి. ప్రతి రోజోక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 99 రోజుల పాటు ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలి. డ్రింకింగ్ వాటర్ సమస్య, డ్రైనేజీ ఇతర ఏ సమస్యలు ఉన్న మున్సిపల్ నుండి పరిష్కారం అవుతాయి. రాబోయే వేసవికాలం లో తాగునీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.. నీటిని పొదుపుగా వాడుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి.. ఆరోగ్యంగా ఉండేలా వైద్య పరీక్షలు నిర్వహించాలి. క్రీడల నిర్వహణ,యువజన కార్యక్రమాలు చేయాలి. జూన్12 వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో హుస్నాబాద్ నియోజకవర్గం అగ్రగామిగా ఉండాలనిఅన్నారు.

## టిప్పర్ కు తగిలిన విద్యుత్ తీగలు లారీ దగ్ధం

నల్లగొండ జిల్లాలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. రోడ్డు నిర్మాణ పనుల కోసం కంకరతో వెళ్తున్న ఓ టిప్పర్ లారీకి విద్యుత్ తీగలు తగలడంతో మంటలు చెలరేగిన ఘటన కలకలం రేపింది. ఈ ప్రమాదంలో లారీ వెనుక భాగం పూర్తిగా దగ్ధమైంది. అదే సమయంలో కరెంట్ షాక్ తగలడంతో లారీ డ్రైవర్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. అయితే సమీపంలో ఉన్న స్థానికులు వెంటనే స్పందించి ప్రాణాలకు తెగించి డ్రైవర్ను లారీ దగ్గర నుంచి బయటకు లాగి సురక్షిత ప్రదేశానికి తరలించారు. దీంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పినట్లైంది.ఈ ఘటన నల్లగొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రోడ్డు నిర్మాణ పనుల కోసం కంకర తీసుకెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు లారీపై ఉన్న ఎత్తైన లోడుకు విద్యుత్ తీగలు తగిలినట్లు సమాచారం. ఒక్కసారిగా లారీ నుంచి మంటలు ఎగిసిపడటంతో పాటు దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి, అధికారులకు సమాచారం అందించారు. ప్రస్తుతం డ్రైవర్ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.

# గోదావరి లో దూకి యువతి ఆత్మహత్యాయత్నం



యానాం ఎదురులంక జిఎంసి బాలయోగి వారధి పైనుండి గోదావరిలో దూకి 18 సంవత్సరాల వివాహిత యువతి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన మత్సకారులు రక్షించి యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలు ద్రాక్షారామం గ్రామానికి చెందిన పెట్టా సత్యలక్ష్మి గా గుర్తించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియవలసి ఉంది.

# భారత జట్టు విజయం,తిరుపతిలో సంబరాలు

తిరుపతి టి-20 వరల్డ్ కప్లో భారత్ మరోసారి తన సత్తా చాటింది. న్యూజిలాండ్పై ఘన విజయం సాధించిన టీం ఇండియాకు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విజయం నేపథ్యంలో తిరుపతి నగరంలో అభిమానులు సంబరాలు అంబరాన్నంటించారు. న్యూజిలాండ్పై భారత్ విజయం సాధించడంతో తిరుపతి నగరంలో క్రికెట్ అభిమానులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అభిమానులు వీధుల్లోకి వచ్చి బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొందరు స్వీట్లు పంచుతూ టీం ఇండియాకు అభినందనలు తెలిపారు.

టీం ఇండియా వరుసగా రెండోసారి ౦-20 వరల్డ్ కప్పు కైవసం చేసుకోవడంతో అభిమానుల్లో ఆనందం రెట్టింపైంది. మొత్తం మీద ఇది భారత్కు మూడోసారి ౦-20 వరల్డ్ కప్ విజయం సాధించింది..

# గులాబీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు శిక్షణ

హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వర్క్ షాపు నిర్వహించబోతుంది. ఈ నెల 10న గ్రేటర్ పరిధిలోని ఓ ప్రైవేటు రిసార్టులో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ ఇప్పించబోతుంది.

అందుకు సబ్జెక్టుల వారీగా నిపుణులను సైతం ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోందిజాతీయ,అంతర్జాతీయ సమకాలిన రాజకీయాలు,రాష్ట్ర రాజకీయాలు రాష్ట్ర ప్రభుత్వం విధానాలు,ఆర్థిక అంశాలపై శిక్షణ ఇప్పించాలని గులాబీ పార్టీ భావిస్తుంది.

ఈ వర్క్ షాపుకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరు అవుతారా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది.

.ఈ నెల 16 నుంచి బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభవుతుండటంతో అనుసరించాల్సిన అంశాలు,వ్యూహాలపై వర్క్ షాప్ లో దిశానిర్దేశం చేయబోతున్నారు.అదే విధంగా సమాచార హక్కు చట్టంను ఎలా వినియోగించుకోవాలనే దానిపై ప్రత్యేకంగా క్లాసులు భోదించనున్నారు.ప్రభుత్వం నుంచి సమాచారం ఇవ్వకుంటే ఎలా ముందుకు పోవాలి.గత ఎన్నికల్లో కాంగ్రెస్ హామీలు,ఆరు గ్యారెంటీల వైఫల్యాలపై ఎలా ప్రజల్లోకి వెళ్లాలి పంచాయతీ,మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపై సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషకులతో శిక్షణ ఇప్పించనున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీ వేదికగా బడ్జెట్ సమావేశాల్లో నిలదీయాలని గులాబీ పార్టీ భావిస్తోంది.ఏయే రంగాలకు ఎంత బడ్జెట్ పెడితే గతంలో పెట్టిన బడ్జెట్ తో పోల్చి ఎలా మాట్లాడాలి. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు విద్యకు,వైద్యానికి,వ్యవసాయం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇలా తదితర రంగాలకు కేటాయింపులపైనా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధులను వివరించి మాట్లాడి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి అనే దానిపై ఈ వర్క్ షాపు ఏర్పాటు చేశారు.

ఇక బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు.ఆ తర్వాత ఎప్పుడూ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించలేదు.ఇప్పుడు బిఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉంది.దీంతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తొలిసారి ఎన్నికైన వారు ఉన్నారు. వారికి శిక్షణ ఇప్పిస్తే ఆయా అంశాలపై నాలెడ్జ్ వస్తుందని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం లెక్కలు వేస్తోంది.ఇక మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, అసెంబ్లీ మాజీ కార్యదర్శి సదారాంతో పాటు ఇతర విశ్లేషకులు రాజకీయ అంశాలు, ఆర్థిక అంశాలపై క్లాసులు చెప్పనున్నారు. మొత్తానికి తమ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు శిక్షణ ఇప్పించడం ద్వారా గులాబీ పార్టీకి ఏ మేరకు కలిసి వస్తుందో చూడాలి.

# రాష్ట్రం పురోగతి సాధించాలి



తిరుమల కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రంలో శ్రీవారిని దర్శించుకోవడం పరమ పవిత్ర అనుభూతిని ఇచ్చిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన దంపతులు సూర్య విక్రమాదిత్య ? సాక్షి లకు ఆయురారోగ్యాలు కలగాలని, అలాగే తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రార్థించారు. త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత పురోగతి సాధించి, విజన్ 2047లక్ష్యంగా ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదగాలని భట్టి విక్రమార్క స్వామివారిని కోరుకున్నారు.

## యువతులను రహస్యంగా ఫోటోలు తీస్తున్న యువకుడు అరెస్టు

మంగళగిరి సీక్రెట్గా ఫోటోలు తీస్తున్న వ్యక్తిని రెడ్హ్యాండ్గా ఒక యువతి పట్టుకుంది. బస్ షెల్టర్ వద్ద వేచి ఉన్న విద్యార్థినులను అంజి అనే వ్యక్తి రహస్యంగా ఫోటోలు తీస్తుండగా ఓ యువతి గమనించింది. అతని ఫోన్ పరిశీలించగా అనేకమంది యువతుల ఫోటోలు, వీడియోలు బయటపడ్డాయి. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం తమ్మపూడి వద్ద ఘటన జరిగింది.

## వరద రక్షణ గోడ నిర్మాణానికి మంత్రి లోకేష్ శంకుస్థాపన

గుంటూరు మంత్రి లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో మరో ఎన్నికల హామీ నిలబెట్టుకున్నారు. సీతానగరం తాడేపల్లి రిటైనింగ్ వాల్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేసారు. రూ.294.20 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మాణం జరగనుంది. అక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తాడేపల్లిలో ప్రకాశం బ్యారేజీ దిగువన 0.9 కి.మీ నుంచి 2.610 కి.మీల వరకు కృష్ణా నది కుడివైపు రూ.294.20 కోట్లతో వరద రక్షణ గోడను నిర్మించనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి లోకేష్ పెద్దపీట వేశారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఈ ప్రాజెక్ట్ కు కేవలం ఏడాది కాలంలోనే రూ.294.20 కోట్ల పరిపాలన అనుమతులు సాధించడమే కాకుండా టెండర్ ప్రక్రియను కూడా పూర్తిచేశారు. భవిష్యత్ లో భారీ వరదలను దృష్టిలో పెట్టుకుని 15 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని సైతం తట్టుకునేలా పటిష్టమైన డిజైన్ తో రిటైనింగ్ వాల్ ను నిర్మించనున్నారు. కేవలం సాధారణ గోడ కాకుండా భూమి లోపల 26 నుంచి 38 మీటర్ల లోతు వరకు 1,920 పైల్స్ వేసి, పైల్- రాఫ్ట్ సాంకేతికతతో భూకంపాలను, నీటి ఉధృతిని తట్టుకునేలా నిర్మించనున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తైతే సుందరయ్య నగర్, మహానాడు కాలనీ వంటి లోతట్టు ప్రాంతాల్లో నివసించే దాదాపు 50వేల మంది ప్రజలు వరద భయం నుంచి శాశ్వతంగా విముక్తి పొందుతారు. అమరావతి రాజధాని పరిధిలోని కీలక ప్రాంతాలకు, జాతీయ రహదారి-65కు రక్షణగా రిటైనింగ్ వాల్ నిలవనుంది.

# కల్తీ పాల ఘటనలో నిర్లక్ష్యం వరలక్ష్మి సంస్థతో పాటు ప్రభుత్వానిది కూడా

## – వైఎస్ షర్మిలా రెడ్డి




రాజమండ్రికిమ్స్ ఆసుపత్రిలో కల్తీ పాల ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను ఏపీసీసీ చీఫ్ షర్మిలా పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ చనిపోయిన 11 మంది ప్రభుత్వం చేసిన హత్యలని అన్నారు. ఈ ఘటనకు బాధ్యత చంద్రబాబు వహించాలి. లైసెన్స్ లేకుండా 11 ఏళ్లు పాలు అమ్ముతుంటే తనిఖీలపై ఫుడ్ సేఫ్టీ మొద్దు నిద్ర పోతుంది. జగన్ కి సైతాన్ సైన్యాన్ని పరామర్శించడం తప్పా .. ప్రజలకోసం బయటకు రాదని అన్నారు.

రాష్ట్రంలో ప్రతిదీ కల్తీ. పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యం కల్తీ, వాగ్దానాలు కల్తీ. మొత్తం పాలనే కల్తీ . వరలక్ష్మి మిల్క్ వెండర్ 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండా మిల్క్ అమ్ముతున్నాడు. ఎటువంటి తనిఖీలు లేవు. ఇథలీన్ గ్లైకాల్ కలిసి 11 మంది కలిసి చనిపోవడం బాధాకరం. 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఆరోగ్యంగా ఉన్నవాళ్లు వెంటిలేటర్ మీదున్నారు. ఇది యాదృచ్ఛికం కాదు .. నిర్లక్ష్యం. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం. వీళ్ళు చేసిన తప్పు కేవలం పాలు కొనుక్కోవడమేనా? 11 ఏళ్లుగా ఆన్ లైసెన్సు వెండర్ అక్రమంగా పాలు అమ్ముతుంటే ఏం చేస్తున్నారు ? రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ . కల్తీకి కాదేమి అనర్హం అన్నట్లుందని అన్నారు.

పలు కల్తీ , నీళ్ళు కల్తీ, గుడ్లు కల్తీ, చికెన్ కల్తీ . ఫుడ్ సేఫ్టీ శాఖ మొద్దు నిద్ర పోయింది. కల్తీ పై చర్యలు లేవు . తనిఖీలు లేవు. రాజమండ్రిలో ఫుడ్ సేఫ్టీ అధికారి ఒకరే ఉన్నారట. అమే కూడా ఇక్కడ ఉండరట. చంద్రబాబు ఏఐ గురించి చెప్తున్నారు. ఉన్న ప్రజల ఆరోగ్యం చూసే దిక్కులేదు ఇప్పుడు పాపులేషన్ పెంచండి అంటున్నారు. ముగ్గురిని నలుగురిని కనమంటున్నారు. పాలల్లో యూరియా, డిటర్జెంట్లు కలుపుతున్నారు. పాల విషయంలో భద్రత ఇవ్వలేని ప్రభుత్వం ఉంటే ఎంత ? ఉడితే ఎంత ? రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖ మొద్దు నిద్ర పోయిందని అన్నారు.

ఈ ఘటన తో నాలుగు రోజులు తనిఖీలు అంటూ హడావిడి చేశారు. మళ్లీ యధా రాజా తథా ప్రజా . నిఘా పెట్టడం ప్రభుత్వం భాద్యత. తనిఖీలు చేస్తూ ఉంటే ఈ ఘటన జరిగేది కాదు. ఇలా అన్యం పుణ్యం ఎరగని ప్రజలు చనిపోయే వాళ్లు కాదు. ఈ నిర్లక్ష్యం వరలక్ష్మి డైరీ సంస్థది కాదు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం. 11 మంది చావులు ప్రభుత్వం చేసిన హత్యలు. దీనికి భాద్యత ప్రభుత్వం తీసుకోవాలి. చంద్రబాబు భాద్యత వహించాలి. ఏఐ మీద పెట్టే శ్రద్ధ ప్రజలకు ఫుడ్ సేఫ్టీ మీద పెట్టండి. ఫుడ్ సేఫ్టీ సంస్థను బలోపేతం చేయండి. ఫుడ్ సేఫ్టీ సంస్థలో నియామకాలు చేపట్టండి. స్కామ్స్, మాఫియాలు చేసే మీద ఉన్న శ్రద్ధ పావు వంతు ఆరోగ్యం మీద పెట్టండి. 10 లక్షలు కాదు .. 25 లక్షలు ఇవ్వండని అన్నారు.

జగన్ వచ్చి పరామర్శించక పోవడం దారుణం. జగన్ కి బలప్రదర్శనల మీదున్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యం మీద లేదు. పబ్లిక్ఇష్యూ మీద చిత్తశుద్ధి ఉండదు. వాళ్ల పార్టీ క్యాడర్ కి , సైతాన్ సైన్యంకి ఇబ్బంది వస్తే తప్పా బయటకు రాడు. 11 ఏళ్లుగా అక్రమంగా డైరీ సంస్థ నడిపిన పాపంలో జగన్ హస్తం కుండా ఉంది కదా అని అన్నారు.

# స్విమ్స్ కంటి వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా అవగాహనా వారోత్సవాలు



శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ కంటి వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా అవగాహనా వారోత్సవాలు (మార్చి 8వ నుండి 14 తేదీ వరకు) లో భాగంగా 09.03.2026 వ తేది సోమవారం ఉదయం 9.00 గంటలకు ఎన్.టి.ఆర్ సర్కిల్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ మ్యారథాన్‌ను నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ గారు తెలియజేశారు.

ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ గారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్లకోమా అంటే నీటి కాసుల వ్యాధి అని అర్థం. ఇది కంటి వెనుక భాగంలో ఉన్న ఆప్టిక్ నర్వ్‌ని దెబ్బతీసే కంటి వ్యాధి. దీని వల్ల దృష్టి కోల్పోవడం, శాశ్వత అంధత్వం వంటివి ఏర్పడుతాయని పేర్కొన్నారు. గ్లకోమా వచ్చిన వారికి కంటిలోని ఒత్తిడి పెరుగుతుందని, దృష్టిలోపం ఏర్పడుతుందని అలాగే కంటి మూలంలోని పక్కకు మరియు దూరం వస్తువులను గుర్తించడంలో ఇబ్బంది ఏర్పడుతుందని, ఇటువంటి లక్షణాలు కలిగినవారు వైద్యులను సంప్రదించి లేజర్ చికిత్స, ట్రాబెక్యూలెక్టమీ, మైక్రో ఇన్వాసివ్ గ్లకోమా సర్జరీ ద్వారా పూర్తిగా నయం చేసుకోవచ్చునని అలాగే 40సం? ఉన్న ప్రతి ఒక్కరు గ్లకోమా పరీక్షలు చేసుకోవడం మంచిదని తెలియజేశారు.

ఈ ర్యాలీ స్విమ్స్ ఎన్.టి.ఆర్. సర్కిల్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు గ్లకోమాను అరికట్టండి కంటి చూపును కాపాడుకోండి, గ్లకోమా వలన మీ జీవితాన్ని చీకటి మయం చేసుకోకండి మీ కంటి చూపును హరించకముందే గ్లకోమాను అరికట్టండి. ఈ సంవత్సరం థీమ్ "జనితిబితినిణ టనీతీ జీ ఉశ్రీజీబీఇనీఎజీ–ఈతీవవ చినీతీశ్రీట" అనే నినాదాలతో కొనసాగింది.

ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్ డా? అలోక్ సచిన్, ఆర్.ఎం.ఓ.లు డా? కోటిరెడ్డి, డా? సతీష్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా? ఉషాకళావత్, ఆప్తమాలజీ విభాగాధిపతి డా? రమ్య దీప్తి, ప్రొఫెసర్ డా? శ్రీహరి, అసోసియేట్ ప్రొఫెసర్ డా? ప్రభంజన్ కుమార్, వైద్యులు డా? వినీత, డా? తేజస్విని, డా? శ్రావ్య, ఆప్తమాలజీ టెక్నిషియన్లు మురళి, అర్జున్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్లో డీజిల్ లేక నిలిచిపోయిన బల్దియా వాహనాలు

వరంగల్ గ్రేటర్ వరంగల్ లో మునిసిపల్ వాహనాలు ఇంధనం కొరతలో నిలిచిపోయాయి. రూ.2.50కోట్ల మేర పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లిస్తేనే ఇంధనం పోస్తామని బంకుల యజమానులు అంటున్నారు.గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ బల్దియా వాహనాలకు సెంట్రల్ జైలు ఆధ్వర్యంలో నడుపుతున్న పెట్రోల్ బంక్ నుంచి అందుతున్న డీజిల్, పెట్రోల్ సరఫరాను జైళ్ల శాఖ అధికారులు నిలిపివేసారు.

జీడబ్ల్యూఎంసీ రూ.2.50కోట్ల వరకు బకాయి ఉండడంతో బల్దియా చెత్త తరలింపు వాహనాలు, దోమల నియంత్రణకు ఉపయోగించే ఫాగింగ్ మిషన్లకు అందించే ఇంధనాన్ని నిలిపివేసారు. పాత బిల్లులు చెల్లిస్తేనే పెట్రోల్, డీజిల్ అందిస్తామని, లేదంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సిబ్బంది కరాఖండిగా చెబుతున్నారు. దీంతో గత కొన్ని రోజులుగా నగరంలో చెత్త పేరుకుపోతోంది.

# శనగపంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

ఒంగోలు శనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ కోరారు.గిడ్డంగి లో నిల్వ ఉన్న శనగలకు మార్క్ఫెడ్ మద్దతు ధర కల్పించాలి అని గ్రీవెన్స్ లో కలెక్టర్ పి.రాజబాబు కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మన ఆంధ్ర రాష్ట్రంలో గత రెండు సంవత్సరములుగా రైతులు పండించిన శనగ పంటను గిట్టుబాటు ధర లేక కొనేనాధుడు లేక పంటను శీతల గడ్డంగులలో అద్దెకు నిల్వ చేసి ఉన్నారని రాష్ట్రంలో సుమారు 25 లక్షల క్వింటాళ్లు శీతల గిడ్డంగులలో మరియు నాన్ ఎ.సి గిడ్డంగులలో మగ్గుతున్నయని,ప్రస్తుతం కొత్తగా వచ్చిన పంటను మార్కెఫెడ్ వారు కనీసం మద్దతు ధర అయిన రూ. 5,875/-కు కొనుగోలు చేయాలని కోరారు.గత రెండు సంవత్సరంల నుండి నిల్వ ఉన్న శనగలను కూడా నష్టపరిహారం 1,000/- రూపాయలు కలిపి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి శనగ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని మరియు అలాగే శీతల గిడ్డంగులలో నిల్వ ఉన్న తెల్ల శనగలు ఐంఐ2 ఎవతీతిబిఎ ఖీఐ.7,500/- రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి శనగ రైతులను ఆదుకోవలసినదిగా కోరుచున్నాము అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోని పక్షంలో శనగ రైతులు తీవ్రంగా నష్టపోతారని,తర్వాత మళ్లీ శనగ పంట వేయటకు నష్టాలు ఊబిలో మునిగి ఉన్న రైతులు ముందుకు వచ్చే అవకాశం లేదని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలోని పాత శనగలను కొనుగోలు చేసే విధంగా రైతుకు న్యాయం చేస్తారని కోరుకుంటున్నామని తెలిపారు...

# మహిళ ఉద్యోగిపై ఎంపిడివో చిందులు

కాకినాడ మహిళా దినోత్సవానికి ముందు రోజే మహిళా ఉద్యోగిపై కాకినాడ రూరల్ ఎంపిడిఓ సతీష్ వేధింపుల ఘటన బయటపడింది. తోటి ఉద్యోగుల ఎదుటే మహిళా ఉద్యోగిపై కేకలు, అరుపులు, తీవ్రంగా మందలించండంతో మహిళా ఉద్యోగి కూలబడిపోయింది. యూఎఫ్ఎస్ సర్వే సక్రమంగా చేయడంలేదని రమణయ్యపేట సచివాలయం మహిళా పోలీస్ పై ఆగ్రహావేశాలు ఎంపిడివో వ్యక్తం చేసారు. సస్పెండ్ చేస్తానని అప్పుడే మీరు సక్రమంగా పనిచేస్తారా? అంటూ మందలించారు. తోటి ఉద్యోగుల ముందే కించపరచడంతో మహిళా కానిస్టేబుల్ తీవ్రంగా మనస్థాపానికి గురైయింది. కించపరచడంతో ఎంపిడిఓ కార్యాలయం నుండి ఏడ్చుకుంటూ ఎక్కివెక్కి ఏడ్చి కూలబడిపోయింది. మనస్థాపంతో ఫిట్స్ రావడం, నేలపై కూలబడిన మహిళా ఉద్యోగికి తోటి ఉద్యోగులు సఫర్యలు చేసారు

# వికారాబాద్ జిల్లా కలెక్టర్కు గ్రామ సర్పంచుల మెమోరండం నిధుల కోసం వినతి

వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండలం టేకులపల్లి మరియు ఎన్కతల గ్రామాల సర్పంచులు ఈరోజు జిల్లా కలెక్టర్ను కలిసి గ్రామ పంచాయతీలకు నిధుల సమస్యపై మెమోరండం సమర్పించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోతున్నాయని, తక్షణం నిధులు విడుదల చేయాలని వారు అధికారులను కోరారు.

సర్పంచులు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ ఎన్నికలు సాధారణంగా రాజకీయ పార్టీల గుర్తులపై కాకుండా వ్యక్తిగత గుర్తులపై జరుగుతాయని తెలిపారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు సరైన నిధులు అందకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

టేకులపల్లి మరియు ఎన్కతల గ్రామ పంచాయతీలకు అవసరమైన నిధులు అందకపోవడం వల్ల తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక పనులు కూడా చేయడం కష్టంగా మారిందని సర్పంచులు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలంటే తక్షణమే నిధులు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా కూడా గ్రామాలకు రావాల్సిన నిధులు సరిగా రాకపోవడం వల్ల కార్మికులకు పనులు ఇవ్వడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు విడుదల చేయాలని వారు కోరారు.

గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీలకు నిధులు కేటాయించాలని సర్పంచులు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం తమకు సహకరించాలని కూడా వారు కోరారు.

# విశాఖ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

విశాఖపట్నం విశాఖ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పై వైకాపా నేతలు, కార్యకర్తలు వ్యతిరేక నినాదాలు చేసారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు,. అక్రమంగా ప్రభుత్వ భూమిని ఎంపీ శ్రీ భరత్ కు కట్టబెట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.

## జిల్లా కలెక్టరేట్లో పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్పై ప్రత్యేక డ్రైవ్

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అదిలాబాద్ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో బాగంగా ఈరోజు కలెక్టరేట్ లో పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్పై ప్రత్యేక డ్రైవ్ ను ఆయన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో శానిటేషన్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ లోని డిపిఆర్ఓ, ట్రెజరీ, ఆర్డీఓ, సిపిఓ కార్యాలయాలను సందర్శించి అధికారులకు పారిశుద్యం, ఫైల్ ల నిర్వహణ పై పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, పెండింగ్లో ఉన్న ఫైళ్లను సత్వరమే పరిష్కరించడమే ఈ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రతిరోజూ అధికారులు కనీసం ఒకటి నుండి రెండు గంటల సమయాన్ని తమ కార్యాలయ ప్రాంగణాల శుభ్రతకు కేటాయించాలని ఆదేశించారు. కార్యాలయాల్లో పేరుకుపోయిన పాత సామాన్లు, విరిగిన ఫర్నీచర్, స్క్రాప్ను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేశారు. కార్యాలయాలు లోపల, వెలుపల ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కేవలం శుభ్రతకే పరిమితం కాకుండా, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యాలయాల్లో ఫైళ్లను ఇక్కడక్కడ పడేయకుండా రికార్డు రూముల్లో లేదా రాక్స్ పద్ధతిగా అమర్చాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత కాలపరిమితి ముగిసిన ఫైళ్లను డిస్పోజ్ చేయాలని, ముఖ్యమైన ఫైళ్లను భద్రపరచాలని సూచించారు. పెండింగ్ ఫైళ్లను నిర్ణీత గడువులోగా క్లియర్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రానున్న ఐదు రోజుల్లో పురోగతిని తానే స్వయంగా పర్యవేక్షిస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్ శ్వేత, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై భద్రతా ఏర్పాట్ల పరిశీలన

విజయవాడ సిపి రాజశేఖర్ బాబు సోమవారం ఇంద్రకీలాద్రిపై భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. రోజురోజుకీ భక్తుల రాక పెరుగుతున్న నేపథ్యంలో వాహనాల పార్కింగ్ పై విస్తృత పరిశీలించారు. ఇటీవల నిర్వహించిన మహా కుంభాభిషేకం సందర్భంగా ద్విచక్ర వాహనాల పార్కింగ్ పై హోం మంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. కొండపై పైవరకు పెద్ద ఎత్తున వాహనాలు రావడం ఏంటి అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాల పార్కింగ్ అంశాన్ని మంత్రి ప్రస్తావించారు. సుమారు పది నిమిషాలు అధికారులు పోలీసు సిబ్బందికి క్లాసు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సిపి రాజశేఖర్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంద్రకీలాద్రి కొండపైన ప్రధానాలయముతో పాటు ఆలయాలు ఘాట్ రోడ్డు పరిసర ప్రాంతాలలో పరిశీలన జరిగింది. పలు ప్రాంతాలలో వాహనాల పార్కింగ్ సాధ్యసాధ్యాల పరిశీలించారు. సిపి వెంట ఏడిసిపి ఏసిపి వన్టౌన్ సిఐతో పాటు ట్రాఫిక్ సిబ్బంది వున్నారు. పార్కింగ్ అవసరాలు ఉన్న ఇబ్బందులను ఈవో సీపీకి వివరించారు. తరువాత సీపీ దేవస్థానం అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైయారు. పార్కింగ్ అంశంపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

## క్రీడాకారిణి చంద్రికకు శాప్ ఛైర్మన్ అర్థిక సహాయం

విజయవాడ అనారోగ్యంతో బాధపడుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి బొలినేని చంద్రికను శాప్ చైర్మన్ రవి నాయుడు హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. చంద్రికకు శాప్ చైర్మన్ ఆర్థిక సహాయం అందించారు. ×బొల్లినేని చంద్రికకు రూ.1 లక్ష నగదు సహాయం అందించారు. శాప్ చైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యం. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న చంద్రికకు అభినందనలు. చంద్రిక త్వరగా కోలుకోవాలని కోరుకున్నాను. క్రీడాకారులకు ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్ టోర్నమెంట్లలో రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని చంద్రికకు సూచించారు. యువ క్రీడాకారులకు చంద్రిక ఆదర్శం అని అన్నారు.

# అన్నదాతలను ఆదుకోని ప్రభుత్వం

# అసెంబ్లీ ముట్టడికి రైతు సంఘం పిలుపు

హైదరాబాద్ అన్నదాతలను ఆదుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయిందని రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు మండిపడ్డారు.యాసంగి పంట కాలం పూర్తయితున్న రైతులకు పంట సహాయం కిందా రైతు బంధు ఇవ్వలేక నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదని అన్నారు. హైద్రాబాద్, బషీర్బాగ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైతులతో కలసి రైతు మహాగర్జన గోడ పత్రికను ఆవిష్కరించి రామారావు మాట్లాడారు.రైతు అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి రైతు బంధు వేస్తే రైతులు తాగి తులుతున్నారని రైతులపట్ల వ్యంగ్యంగా మాట్లాడడం సబబు కాదని మండిపడ్డారు.తక్షణమే వారం రోజుల్లో రైతుబందు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో 16న ప్రారంభం అయ్యే అస్సెంబ్లీని వేలాది మంది రైతులతో కలసి ముట్టడిస్తమని రామారావు హెచ్చరించారు.రైతుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్28న కరీంనగర్ లో రాష్ట్ర స్థాయిలో రైతుల మహాగర్జన సమర భేరిని లక్షలాది మందితో నిర్వహిస్తనున్నట్లు పొలాడి రామారావు వెల్లడించారు.

# మాజీ ఎంపి కావూరి మృతి



హైదరాబాద్ మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు (82) కన్నుమూసారు. హైదరాబాద్లో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అయన ఐదు సార్లు లోక్ సభ ఎంపీగా వ్యవహరించారు. 2013లో కేంద్రమంత్రిగా పనిచేసారు. అయన స్వగ్రామం పెదపారుపూడి మండలం దోసపాడు.

# కొత్తగూడెంలో 2 కె రన్

భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 2కే రన్ నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, మున్సిపల్ కమిషనర్ సుజాత అధికారులు , విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాచుపల్లిలో హైడ్రా కూల్చివేతలు

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి లోని ప్రణీత్ ఆంటీలియా గేటేడ్ కమ్యూనిటీ గోడను హైడ్రా అధికారులు కూల్చివేసారు. కూల్చివేతలను ఆంటీలియావాసులు అడ్డుకున్నారు. మున్సిపల్ లో టాక్స్ కట్టించుకుంటూ ఈరోజు హైడ్రా అధికారులు వచ్చి మా గ్రేటర్ కమ్యూనిటీ గోడను పగలగొట్టి ఇందులో నుంచి ఎగ్జిట్ ఫోర్ వరకు దారి చేస్తామని చెప్పడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. మేమిక్కడ గత 15 సంవత్సరాలుగా ఇదే గేటెడ్ కమ్యూనిటీలో ఉంటున్నాం. కూల్చివేతలు అన్యాయమని అంటున్నారు.

## టీడీపీకి కార్యకర్తలే నిజమైన హీరోలు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత మీదే.**
**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత టిడిపి కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి.**
**పార్టీ అభ్యున్నతికి మీరే స్ఫూర్తిగా నిలవాలి.**
**డిసిసిబి చైర్మన్ ఎం సూర్యనారాయణ రెడ్డి**

బద్వేలు తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన హీరోలని డిసిసిబి చైర్మన్ ఎం సూర్య నారాయణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కార్యకర్తల కృషియే ప్రధాన కారణం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టిన టీడీపీ కార్యకర్తల సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపుకు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు పార్టీ అభ్యున్నతికి కార్యకర్తలే నిజమైన హీరోలని ఆయన అన్నారు. ప్రస్తుతం రాబోయే కార్పొరేషన్ మున్సిపల్ జిల్లా పరిషత్ మండల పరిషత్ పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులే గెలుపొందేలా క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన ఆర్థిక విధ్వంసం తో పాటు రాష్ట్ర వెనుకబాటుకు కారణమైన విధానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధికి టిడిపి కార్యకర్తలే గ్రామాల్లో బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.



## శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం

### వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసిన సభ్యులు



తిరుపతి సిటీ, మార్చ్ 09: తిరుపతిలోని తాజ్ హోటల్ సమీపంలో ఆదివారం వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదికను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం కు వన్నియకుల క్షత్రియ నాయకులు మరియు వధూవరుల కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి.ఆర్. రాజన్, వన్నియకుల క్షత్రియ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ వన్నియకుల క్షత్రియులు రానున్న రోజుల్లో ఐక్యంగా సంఘటితం కావాల్సిన అవసరం మరియు వన్నియకుల క్షత్రియులను ఏకతాటిపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదికను ఘనంగా నిర్వహించబడింది అని తెలిపారు. వన్నియకుల క్షత్రియులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం అయ్యంగారు మాట్లాడుతూ వన్నియకుల క్షత్రియుల్లో వెనుకబడిన వారికి ఆర్థిక సహాయం అందించడం, స్కాలర్షిప్ కార్యక్రమాలు నిర్వహించడం, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టడం, స్వంత వ్యాపారాలు ప్రారంభించాలి అనుకునే వారికి ఆర్థిక సహాయం అందించడం మరియు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్స్ మునిరత్నం రెడ్డి, చిన్నారెడ్డి, తేజోవతి, వేణుగోపాల్, వామనమూర్తి, వన్నియకుల పెద్దలు, వన్నియకుల క్షత్రియ సోదరులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసారు.

## ఇద్దరు దొంగల అరెస్టు

ఏలూరు తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ గృహ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు సభ్యుల ముఠాను ముదినేపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి 45 లక్షల విలువైన వెండి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కలిదిండి మండలం కు చెందిన గొల్ల వంశీ, కాలదేవి ప్రసాద్ లను రిమాండ్కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ విలేకరుల సోమవారం సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు ఏఆర్ అదనపల్లి ఎస్పీ ముని రాజా ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పై శివాజీ సంచలన వ్యాఖ్యలు



మాజీ సీఎం జగన్ లక్ష్యంగా నటుడు శివాజీ తీవ్ర విమర్శలు చేశారు. సీబీఐ కేసులున్న వ్యక్తులను రాజకీయాల నుంచి తప్పించాలని ప్రధాని మోదీని కోరతానని ఆయన పేర్కొన్నారు. తన సినిమాపై జగన్ 'పేటీఎం బ్యాచ్'తో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, విడుదలవక ముందే నెగెటివ్ రివ్యూలు రాయించారని మండిపడ్డారు. "నా సినిమాను ఆపగలరేమో కానీ, శివాజీని ఆపలేరు" అని స్పష్టం చేస్తూ, అధికారంలో ఉన్నప్పుడే తనను ఏమీ చేయలేకపోయారని, ఇప్పుడు తనను అడ్డుకోవడం ఎవరితరం కాదని శివాజీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## సీపీఎం ధర్నా..అరెస్టు

హైదరాబాద్ ఎల్ బి నగర్ నుండి ప్రజా భవన్ కి పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కై సిపిఎం ఆధ్వర్యంలో మహా పాద యాత్ర లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ, స్థానిక సిపిఎం నాయకులు పాల్గొన్నారు.పాదయాత్రలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ను పోలీసులు అరెస్టు చేసారు. స్థానిక నాయకులను మహిళలను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్న లకు తరలించారు.

## విద్యార్ధికి గుండు కొట్టించిన ప్రిన్సిపల్

మియాపూర్ హఫీజ్ పేట్ లో దారుణం జరిగింది. జుట్టు ఎక్కువగా ఉందని విధ్యార్థికి ప్రిన్సిపాల్ గుండు కోట్టించిన ఘటన వివాదానికి దారి తీసింది. మొక్కు ఉండగా తమ కుమారుడికి గుండు కోట్టించడంపై స్కుల్ ముందు విద్యారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ప్రేం నగర్ బిబ్లాక్ లోని బ్లాక్ బోర్డు ది స్కూల్ లో ఈశ్వర్ అనే విద్యార్థి తోమ్మిదోవ తరగతి చదువుతున్నాడు. జుట్టు ఎక్కువగా ఉండటంతో జుట్టు కత్తిరించుకోవాలని స్కూల్ ప్రిన్సిపాల్ సూచించారు.

## పెళ్లి ఒత్తిడి విధి నిర్వహణలోనే తనువు చాలించిన వైద్యురాలు



పాలకొల్లు వృత్తిరీత్యా ఎంతో మందికి ప్రాణదానం చేయాల్సిన ఒక యువ వైద్యురాలు అర్ధాంతరంగా తనువు చాలించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

కుటుంబ సభ్యులు కుదిర్చిన వివాహం చంద్రరేఖ కు ఇష్టం లేకపోవడమే ప్రధాన కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. పెళ్లి విషయంలో గత కొద్దిరోజులుగా చంద్రరేఖ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురైన ఆమె విధి నిర్వహణలో ఉంటూనే ప్రాణాంతక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రి ప్రాంగణంలో ఆమె కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తోటి సిబ్బంది సైతం ఆమె మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. వైద్యురాలి ఆకస్మిక మృతి స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# కొత్తగూడెంలో ప్రభుత్వ టీచర్ హత్య



కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం వన్ టౌన్ పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కవిత మృతి చెందింది. మృతురాలి భర్త నాగేశ్వరరావుకు తన వదినతో వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయంలోనే భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. భర్త నాగేశ్వరరావే కవితను హత్య చేశాడని పేర్కొన్నారు. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## అపోలో నాలెడ్జ్ సిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




చిత్తూరు, మార్చి 9: అపోలో నాలెడ్జ్ సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళల శక్తి, ధైర్యం, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (చూడా) చైర్పర్సన్ కటారి హేమలత, అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సతీమణి, మాజీ ఓబీజీ ప్రొఫెసర్ డాక్టర్ పార్వతి భట్ హాజరయ్యారు. వారు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చూడా చైర్పర్సన్ కటారి హేమలత మాట్లాడుతూ మహిళలు ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని ముందుకు సాగాలని అన్నారు. నర్సులు సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. తల్లి విద్యావంతురాలైతే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళా విద్య కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే, అంతరిక్షంలో అడుగుపెట్టిన కల్పనా చావ్లా, స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశ్ముఖ్, క్రీడాకారిణి పి.వి.సింధు వంటి మహిళల విజయాలను ఉదాహరణగా వివరించారు. డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి స్ఫూర్తితో వారి కుమార్తెలు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. మాజీ



ఓబీజీ ప్రొఫెసర్ డాక్టర్ పార్వతి భట్ మాట్లాడుతూ తాను గత 40 సంవత్సరాలుగా మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటున్నానని, ఈ కాలంలో మహిళల పరిస్థితుల్లో వచ్చిన మార్పును సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారత కొంతమందికే పరిమితం కాకుండా ప్రతి మహిళకు చేరాలని చెప్పారు. కుటుంబం నుంచే మహిళా సాధికారత ప్రారంభమవాలని పేర్కొన్నారు. ఇంటి పనులు మహిళలకే పరిమితం అన్న భావజాలం మారాలని, పురుషులు కూడా సమానంగా బాధ్యతలు పంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ది అపోలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, ఏఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ల్ఫ్రెడ్ జె. అగస్టిన్, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్య రామకృష్ణన్, నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. జయంతి, ఎడబ్ల్యూఈసి కన్వీనర్ డాక్టర్ ఎస్. హసీనా, కో-కన్వీనర్ డాక్టర్ శాని ఎస్.ఎస్., ఐసీసీ చైర్పర్సన్ డాక్టర్ జి.బి. హిమబిందు, ఏఐఎంఎస్ఆర్ స్టూడెంట్స్ అఫైర్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రావణ దీప్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. గాయత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్యాంపస్లో మహిళల గౌరవాన్ని పెంపొందించేందుకు డిగ్నిటీ ఛాంపియన్స్, క్యాంపస్ అంబాసిడర్లను ప్రకటించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజిక్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# నెయ్యి ట్యాంకర్ బోల్తా

## స్థానికులు బిందెలు, బకెట్లతో ఎగబడ్డ వైనం ..



కడపజిల్లా. కడప జిల్లా కొండాపురం మండలం చిత్రావతి వంతెన సమీపంలో ట్యాంకర్ బోల్తా పడింది.. దీంతో ట్యాంకర్‌లోని నెయ్యి నేలపాలైంది. విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని బిందెలు, బకెట్లు, బాటిళ్లతో నెయ్యి కోసం ఎగబడ్డారు

# అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు

## ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటాలి

జూబ్లీహిల్స్ క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాయ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, తెలంగాణ క్రీడా ఆథారిటీ ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చ జరిగింది. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం సూచించారు.

గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడంతోపాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు,. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు.

# అల్మాయిపేట గ్రామంలో అధిక సాంద్రత పత్తి పంటపై శిక్షణ కార్యక్రమం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 9 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ మండల పరిధిలోని, అల్మాయపేట గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో, అధిక సాంద్రత పద్ధతిలో,పత్తి పంట పై శిక్షణ కార్యక్రమం, నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతి వల్ల, చాలావరకు మొక్కల ఎత్తు తగ్గించి, పూత మరియు ఖాతా బాగా వచ్చి, కాయల సంఖ్య పెంచవచ్చు అన్నారు, అలాగే యాంత్రికరణకు అనుకూలం, సుమారు ఎకరాకు 5,వేల రూపాయల వరకు తగ్గించవచ్చు అని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన శాస్త్రవేత్త, రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతిలో వేసిన పత్తి పంట గురించి , రైతులతో మాట్లాడుతూ, సాధారణ పత్తి సాగు కంటే, ఈ అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిలో, చేస్తే మేలైన దిగుబడి, మరియు గులాబీ రంగు,కాయ తొలుచు పురుగు, బారి నుండి తప్పించుకొని, నికర ఆదాయమును పొందవచ్చని తెలిపారు, కోఆర్డినేటర్ డాక్టర్,కే, అరుణ, మరియు ఉద్యానవన శాస్త్రవేత్త, డాక్టర్, ఏ,నిర్మల, మాట్లాడుతూ, వరి, మరియు పత్తి, పంటలలో, పాటించాల్సిన సమగ్ర ఎరువుల, యాజమాన్యం మరియు, పురుగుల ఉధృతి గమనించుట కొరకు, ఎకరాకు 4 నుండి 6 లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలని , సూచించి తెలిపారు, ఈ కార్యక్రమానికి వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, నుండి వచ్చిన, డాక్టర్,జె , వీరన్న, మరియు జహీరాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం నుండి వచ్చిన, డాక్టర్,ఎన్, స్నేహలత, డాక్టర్, రమేష్, గార్లు, పత్తి పంట సాగు యాజమాన్యం, రైతులకు క్లుప్తంగా వివరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ స్థానిక సర్పంచ్, దుర్గాప్రసాద్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నుండి, యంగ్ ప్రొఫెషనల్,-1, ఎన్, శ్రీకాంత్, మరియు కే, ఆకాష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు......

# కలెక్టరేట్లో ఘనంగా మహిళా దినోత్సవం




**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 9:**మహిళలు సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడానికి, సమాజంలో వారికి సమాన గౌరవం, హక్కులు కల్పించడానికి జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టరేట్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన కలెక్టరేట్ ప్రాంగణాన ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది పలు ఆట పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారిని చంద్రావతి తో కలిసి ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ సతీమణి డా.రాధ మను చౌదరి, మాట్లాడుతూ అమ్మాయి చదువుకుంటే మంచి సమాజం ఏర్పడుతుందని, ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో, జిల్లా విద్యాధికారిని విజయకుమారి, జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ అభివృద్ధి అధికారి వినోద్, డి ఆర్ డి ఓ సాంబశివరావు, జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారిని సుగుణాబాయి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అజేయలక్ష్మి, మేడ్చల్ డిపో ఏఈ స్నేహలత, ఎచీ+ూ జనరల్ సెక్రటరీ కురు మూర్తి, జాయింట్ సెక్రటరీ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. మహిళలు మానసికంగా ధృడంగా ఉండాలని, ఎక్కువ శ్రమ పడాలని, పురుషుల కంటే ముందే మహిళలు ఏదైనా సాధించగలరని, ఆడ పిల్లల చదువులకు అవకాశం కల్పించేందుకు మహిళలు కృషి చేయాలని వక్తలు అభిప్రాయపడినారు. అనంతరం మహిళా వ్యవస్థాపకులకు, మహిళా గ్రూపులకు ముఖ్య అతిథి చేతులమీదుగా సన్మానించారు. తదనంతరం, చెస్, క్యారం, లెమన్ ఉ స్పూన్, స్పీడ్ వాకింగ్ , రన్నింగ్, టగ్ అఫ్ వార్, మ్యుసికల్ చైర్ఆటల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతి ప్రదానం జరిగినది.

# ఎక్కడైతే ఇల్లు కూల్చరో అక్కడే ఇల్లు ఇవ్వాలి



ఖమ్మం ఒక్క ఆడబిడ్డ ఏడిస్తే ఇంటికి మంచిది కాదు, ఇంతమంది ఏడిస్తే ప్రభుత్వానికి మంచిది కాదు. రాత్రికి రాత్రే వచ్చి బుల్డోజర్ లతో వచ్చి ఇల్లు కూల్చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

సోమవారం ఆమె భూదాన్ భూ నిర్వాసితులను పరామర్శించారు. తరువాత ఆమె మీడియాతో మాట్లాడారు.

కొంతమంది, రాజకీయ పార్టీలు ఎగ్జిబిషన్ కు వచ్చినట్లే వచ్చారు. ఒకరోజు మీ దగ్గరకు వస్తాను వస్తే మీకు సొల్యూషన్ చేసి పోత. మనల్ని ఇక్కడకు తొలారు అంతే, మహిళలకు, మగవారికి ప్రత్యేకంగా శిబిరం ఇవ్వలేదు. బీఆర్ఎస్ పార్టీ తమ పాపం కడుక్కునేందుకు వచ్చారు. జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఇచ్చారు ఒక్కరు కూడా ఇక్కడకు రాలేదు, ఇంతవరకు జిల్లా కలెక్టర్ రాలేదు. ఎక్కడైతే ఇల్లు కూల్చరో అక్కడే ఇల్లు ఇవ్వాలి. డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఎక్కడో ఇల్లు ఇస్తామంటే సహించేది లేదు. పేదవారి మీద జులుం నడుస్తుంది. బుల్డోజర్ లు వస్తున్నాయి పేదవారిని అన్యాయం చేస్తున్నారు. అందరం కలిసి ఒక కార్యాచరణ రూపొందించి పని చేద్దామని అన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాబలం దినపత్రిక (వేములవాడ మార్చి -09)**ప్రజా ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలంలో ప్రభుత్వ విప్ పర్యటించారు.వేములవాడ అర్బన్ మండలం అనుపురం, మారుపాక, చీర్లవంచ, గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో 50 లక్షలతో ఐదు మహిళా సమైక్య సంఘం నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు.



మహిళలు సాధికారత సాధించే వరకు ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా ఆర్థికంగా నిలదొక్కుకునేలా వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా చర్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించారని తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళా తల్లులను లక్షాధిని కారులుగా చేయాలని పావలా వడ్డీ రుణాలు అందించి మహిళా సంఘాలకు బలమైన ఊతనిచ్చారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోకుండా, సభ్యులను కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం చేసిందని విమర్శించారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సాధారణ సమావేశం నిర్వహించిన మున్సిపల్ పాలకవర్గం

## వార్డుల అభివృద్ధి పనులపై కొనసాగిన చర్చ




**ప్రజాబలం దినపత్రిక (వేములవాడ మార్చి -09)** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజున మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ఎజెండాలో పొందుపరిచిన 16 అంశాలను టేబుల్ ఎజెండా 6 అంశాలను పాలకవర్గ సభ్యులచే చర్చించి ఆమోదం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం తమ వార్డులలో జరగవలసిన అభివృద్ధి పనులపై చర్చించారు. పాలకవర్గ సభ్యుల సహాయ సహకారం అధికారుల సమన్వయంతో అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పట్టణ ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నరాల



శేఖర్, పాలకవర్గ సభ్యులు, కమిషనర్ కే.సంపత్ కుమార్ , టి పి ఎస్ జి. అభినవ్ , ఏఈలు అనన్య , సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్.సుకుమార్ ,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను కొనసాగిస్తూ పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 09 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జూన్ 12వ తేదీ వరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.పారిశు ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని



తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 09 :** నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ఐటిఐ ప్రాంగణంలోని ఎటిసి కేంద్రంలో మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా పూర్తి విద్యలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఇందులో భాగంగా జిల్లాలోని



మంచిర్యాల, నస్పూర్,మందమర్రి,జన్నారం ప్రాంతాలలో ఎటిసి కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వృత్తి విద్యలో నైపుణ్యత గల వారికి రాష్ట్రంలో,దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహించి అర్హత గల వారికి ఉద్యోగాలు అందించడం జరుగుతుందని, వృత్తి విద్య కోర్సులు నేర్చుకునే వారు సర్టిఫికెట్ కోసం కాకుండా నైపుణ్యత కోసం 100 శాతం హాజరు అవ్వాలని తెలిపారు. ప్రజా ప్రయోజనం కోసం ఉత్పత్తి ఉత్పాదకత సరిపడా అందించేందుకు జాబ్ మార్కెట్ లో ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులను అందించడం జరుగుతుందని,నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఎ టి సి కేంద్రాలలో టాటా సంస్థ వారు ఆర్థిక సహాయాన్ని అందించి విద్యార్థులకు అవసరమైన యంత్రాలు, పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు విద్యతో పాటు వృత్తి నైపుణ్యత కలిగి ఉండాలని, షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా తక్కువ సమయంలో నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలతో పాటు ఆసక్తి, అర్హత ఉన్నవారికి బ్యాంకు రుణాలు అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 600 మంది అభ్యర్థులు వృత్తి విద్య నేర్చుకుంటున్నారని, వీరిలో 80 మంది విద్యార్థినుల కొరకు మూత్రశాలలు,ఇతర సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని,భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన భవనం నిర్మించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవతో హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ అభ్యర్థుల కొరకు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, ఇందులో 100 మంది అభ్యర్థులకు వసతి కల్పించి 3 నెలల కోర్సు అందించడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల ప్రాంతంలో ఐ.టి.పార్క్ మంజూరు అయిందని, పనులు వేగవంతం చేసి స్థానిక నిరుద్యోగ యువతకే కాకుండా బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి సైతం ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వరకు అభివృద్ధి చెందామని, ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ, మార్పులకు అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ స్వయంకృషితో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజిబలలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 09 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరవేని రాయమల్లు తన భూమికి సంబంధించి పాత పట్టాదారు పాసుపుస్తకం ఉందని, నూతన పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన దుర్గం మల్లేష్ తనకు సమీకృత కూరగాయల మార్కెట్ లో కేటాయించిన దుకాణాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని,ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన బోయ పోచం తనకు పూర్వీకుల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని,ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆల్ ఇండియా ఎస్.సి./ఎస్.టి. ఐక్యవేదిక ప్రతినిధి పెరుగు తిరుపతి తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలం ఉత్కూరు చౌరస్తాలో గురువారం జరుగుతున్న వారసంతను వ్యవసాయ మార్కెట్ యార్డు ఏరియాకు మార్చాలని కోరారు. రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి గుంట నాగరాజు తన దరఖాస్తులో డిఫాల్ట్ మిల్లర్లకు విధించిన 25 శాతం జరిమానా,12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను ఇప్పించాలని కోరారు. వేమనపల్లి మండలం జిల్లెడ గ్రామానికి చెందిన పొలంపల్లి మల్లయ్య, పొలంపల్లి మధునయ్యలు తమకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని పెద్దమనషుల సమక్షంలో పాలి పంపకం చేసుకున్నామని, తమ వాటాకు వచ్చిన భూమిని కొందరు ఒప్పందాన్ని ఉల్లంఘించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటనపై తగు విచారణ జరిపి, అట్టి రిజిస్ట్రేషన్ ను రద్దు పరచి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామానికి చెందిన దుర్గం సుమన్ తనతోపాటు మరి కొంతమంది రైతులకు షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ నుండి బోర్ పాయింట్ గుర్తించి బోర్ చేయడం జరిగిందని,ఇట్టి బోరులకు విద్యుత్తు లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రజా పాలన-ప్రగతి



ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గ్రామపంచాయతీలలోని సర్పంచ్, ఉపసర్పంచ్, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీలలోని మేయర్/చైర్ పర్సన్,డిప్యూటీ మేయర్/వైస్ చైర్ పర్సన్ లకు ఈ నెల 12వ తేదీన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు సంబంధించి గ్రామాలు,డివిజన్లు/వార్డుల వారీగా పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

సి ఎం.కప్-2025 లో భాగంగా గ్రామ,మండల,నియోజకవర్గ, జిల్లా స్థాయిలను పూర్తి చేసుకుని రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీలలో జిల్లా నుంచి పాల్గొని బ్యాడ్మింటన్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పతకాలు,జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా లను బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా బలం ప్రతినిధి మార్చి 9** యాదగిరిగుట్ట పట్టణంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింల కుటుంబాలకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ చైర్పర్ పర్సన్ అనిత తోపా కిట్లను అందజేశారు ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది ఉపవాసాలు ప్రార్థనలు చేసి అల్లాహ్ కృప కోసం ప్రార్థించే పవిత్ర సమయం మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు అన్ని వర్గాల ప్రజలు కలసి మెలసి సౌభ్రాతృత్వంతో జీవించడం ఎంతో గర్వకారణం ముస్లిం సోదరుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంది రంజాన్ సందర్భంగా తోపా పంపిణీ కూడా అందులో భాగం ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో తోపా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తూ ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తు అల్లాహ్ ఆశీస్సులు మీ అందరికీ ఉండాలని కోరుకుంటున్నాను ఆలేరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ మీతో ఉంటూ అభివృద్ధి చేస్తానని రంజాన్ పండుగ మనందరిలో ప్రేమ శాంతి సేవాభావం పెంచాలని కోరుకుంటున్నాను ను ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు





## ఆలయంలో పోయిన బ్రాస్లెట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని నిజాయితీగా అప్పగింత

**ప్రజాబలం దినపత్రిక (వేములవాడ మార్చి -09)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయినా భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుడు పోగొట్టుకున్న విలువైన బ్రాస్లెట్‌ను ఆలయ సిబ్బంది తిరిగి అప్పగించారు. వివరాల్లోకెళ్తే వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన రేసు సతీష్ స్వామివారి దర్శనానికి ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు చెందిన సుమారు నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్ అంచనా విలువ రూ.8 లక్షల వరకు ఉంటుందని ఆలయంలో ఎక్కడో పడిపోయిందిఅని వెతుకుతుండగా అంతలోనే ఆలయంలో అవుట్ సోర్సింగ్ స్లీపర్ గా విధులు నిర్వహిస్తున్న డప్పు నాగమణికి ఆ బ్రాస్లెట్ దొరికింది ఆమె వెంటనే ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, పోలీస్ సిబ్బందికి అందజేశారు. బ్రాస్లెట్ పోగొట్టుకున్న భక్తులు ఆలయంలో అడగగా వారిని ఎంక్వైరీ నిర్వహించి ధ్రువీకరించిన అనంతరం ఆలయ అధికారులు వారికి అప్పగించారు. నిజాయితీగా వ్యవహరించి బ్రాస్లెట్ ను నిజాయితీగా అప్పగించిన డప్పు నాగమణి నీ ఆలయ అధికారులు ఆలయ ఈవో ఎల్ రమాదేవి ఆదేశాల మేరకు ఆమెకు స్వామివారి, అమ్మవార్ల వస్త్రం లడ్డు ప్రసాదం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# దాతర్ పల్లి పెద్ద చెరువు లో గోదావరి జిల్లాలకు పూజలు నిర్వహించిన బీర్ల ఐలయ్య







**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 9** యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గ్రామంలోని పెద్ద చెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తున్న సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఎండాకాలంలో రైతులకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలుగా ఆలేరు నియోజకవర్గంలోని చెరువులను గోదావరి జలాలతో నింపుతున్నామని మల్లన్న సాగర్ కొండపోచమ్మ నవాపేట రిజర్వాయర్లు తపాస్పల్లి ప్రాజెక్టుల నుండి అవకాశం ఉంటే ఆలేరు నియోజకవర్గం లోని అన్ని చెరువులు నింపడం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు రైతులకు సంవత్సరం పొడవునా సాగునీరు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని పేర్కొన్నారు అలాగే చెరువులు నిండడంతో భూగర్భ జలాలు పెరిగి రైతులకు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామ ప్రజలు చెరువులను సమరక్షించుకోవాలని నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.

సోమవారం జిల్లాలోని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శంషాబాద్ లోని మున్సిపల్ కమ్యూనిటి హాల్ ను, బస్తి దవాఖాను సందర్శించి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. బస్తీ దవాఖానకు వచ్చే వారికి అందిస్తున్న వైద్యం వివరాలు, మందుల వివరాలు డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానలో చేస్తున్న రక్త పరీక్షలు, అందిస్తున్న వైద్య సేవలు, మందుల గురించి దవాఖానకు వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వివరాలు రిజిస్టర్ నందు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రతగా నిర్వహించాలని సూచించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజపాలన ప్రగతి ప్రణాళిక పనులు పక్కాగా అమలు చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రతి కార్యాలయంలో అవసరమైన చోట ఏమైనా మరమ్మత్తులు,పెయింటింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని, ఎక్కడ ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. రోజు వారీగా సేకరించిన తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా, దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.

కలెక్టర్ వెంట శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ, రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి (99 ) ఫిర్యాదులు



**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులుఅందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ శాఖ --19, ఇతర శాఖలకు --80, మొత్తం 99 దరఖస్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..




**కూకట్పల్లి (ప్రజాబలం ) మార్చ్ 09:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్లలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళా సాధికారత, భద్రత, సమాజంలో మహిళల పాత్రను గుర్తిస్తూ బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ నర్సింహా రాజు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ అధికారులను బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో మహిళల పోలీసుల కృషిని, తెగింపును, నాయకత్వ లక్షణాలను, సమాజ రక్షణలో వారి నిబద్ధతను సామర్థ్యాన్ని అభినందిస్తూ ప్రశంసలు అందించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నర్సింహా రాజు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావడం ఆనందదాయకమని తెలిపారు. మహిళలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ సరితా రెడ్డి, సిబ్బంది శ్వేత, స్వాతి, నావనీత, అంజలి, మాధవి, అరుణ, శ్రీదేవి, చంద్రకళ, జీఎంఆర్ మహిళా సిబ్బంది ఆనందంగా పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# టీ20 ప్రపంచ కప్ విజేతగా భారత్




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 09 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** భారత్ టీ20 ప్రపంచకప్‌లో అద్భుత విజయాన్ని సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 96 టీ20 ప్రపంచ కప్ విజేతగా భారత్ నిలిచింది,భారత్ టీ20 ప్రపంచకప్‌లో అద్భుత విజయాన్ని సాధించింది,ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై, 96, పరుగుల తేడాతో విజయం సాధించి, ముచ్చటగా టైటిల్‌ను కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత ఓవర్లలో 256, పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది,లక్ష్యాన్ని చేధించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్,జట్టు భారత బౌలర్ల దెబ్బకు తడబడింది,కేవలం 159, పరుగులకే ఆలౌట్ అయింది, భారత బౌలర్లు అద్భుత ప్రదర్శన చేసి, ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేశారు,భారత్ బ్యాటింగ్‌లో సీఫర్ట్, 52,పరుగులు, శాంట్నర్,43, పరుగులు చేసినప్పటికీ జట్టును విజయానికి తీసుకెళ్లలేకపోయారు, భారత బౌలింగ్‌లో బుమ్రా, 4,వికెట్లు, అక్షర్ పటేల్, 3, వికెట్లు పడగొట్టి,జట్టు విజయానికి కీలక పాత్ర పోషించారు,హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ,తలో వికెట్ తీశారు,ఈ విజయంతో భారత్ మరోసారి ప్రపంచ క్రికెట్‌లో తన సత్తాను చాటుకుంది, అభిమానులు దేశవ్యాప్తంగా, ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు



# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ,ప్రజావాణికి 179 దరఖాస్తుల రాక

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -- 09(ప్రజాబలం ప్రతినిధి)ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 179 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 53, గృహ నిర్మాణ శాఖకు 29, డీఆర్డీఓ -- 20, సంక్షేమ శాఖకు -- 14, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎండీ సెస్ -- 12, ఉపాధి కల్పన శాఖ, వైద్య శాఖ, ఈఈ పీఆర్ కు చొప్పున -- 04, పౌర సరఫరాల శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున - 03, విద్యా శాఖ, ఈఈ ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, మిషన్ భగీరథకు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎక్సైజు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, పశు సంవర్ధక శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 9:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ (ఇంఛార్జి) చంద్రావతి లతో కలిసి అదనపు కలెక్టరు (99) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఈరోజు హౌజింగ్ డిపార్టుమెంట్ కు అధిక సంఖ్యలో (33) దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా తల్లి ఒడి కేంద్రాలు



**మేడ్చల్--మల్కాజిగిరి** జిల్లాఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో బాలింతలు తమ శిశువులకు సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన "తల్లివడి (Breastfeeding) కేంద్రాలు / మహిళా కియోస్కులు" ఈ రోజు ప్రారంభించబడినవి.

జిల్లాలోని మేడ్చల్ బస్ స్టాండ్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్ మరియు నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఈ తల్లివడి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రజా ప్రదేశాలలో బాలింతలు తమ శిశువులకు గోప్యతతో మరియు సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఈ కేంద్రాలు ఉపయోగపడనున్నాయి.

ఈ సందర్భంగా

మేడ్చల్ బస్ స్టాండ్ వద్ద అదనపు కలెక్టర్,

మల్కాజిగిరి రైల్వే స్టేషన్ వద్ద డీఎల్ఎస్ఎ secre-tary,

నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద SCPCR Member

ఈ తల్లివడి కేంద్రాలను ప్రారంభించారు.

మహిళలు మరియు శిశువుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రాల ద్వారా బాలింతలు మరియు చిన్నపిల్లల తల్లులకు ఎంతో ఉపయోగకరమైన సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

ఈ కార్యక్రమంలో ఐఔా ,సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులు ధైర్యంగా ముందుకు సాగాలి -- కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 9:**దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ట్రైసైకిళ్లు, వీల్ సైకిళ్లనుసరైన విధంగా వినియోగించుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని అందుకు మీకు అవసరమైన మార్గనిర్దేశాలను, సహాయ సహకారాలను అందించేందుకు ఎల్లవేళల ముందుంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.

సోమవారం అల్వాల్ లోని సఖీ సెంటర్ లో జిల్లా మహిళా శిశు వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రై సైకిళు , 56, వీల్ సైకిళ్లు 14 పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, ఆర్డిఓ ఓం ప్రకాష్, అల్వాల్ తహసీల్దారు రాములు, డిడబ్ల్యూఓ శారద, హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు శారీరకంగా ఇబ్బందులు ఉన్నప్పటికి మానసికంగా ధైర్యంగా ఉంటూ తమ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాన్ని తప్పకుండా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మానసికంగా ధైర్యంగా ఉంటే అవకలనం అడ్డంకి కాదని, అన్నిరంగాలలో మీరు రాణించాలని కలెక్టర్ కోరుకున్నారు. ఈ రోజు ఒక పరిస్థితిలో ఉన్నాము, రేపటికి దీనికంటే మెరుగుగా ఉండాలనే ఆలోచనలు మీలో ఉంటే మీ ఆలోచనలకు కార్యరూపం అందించేందుకు ఎల్లవేళల మేము మీ వెంట ఉంటామని కలెక్టర్ అన్నారు. మీరు ఆర్థికంగా ఎదగడానికి అనేక ఆలోచనలు ఉంటాయి, సొంతంగా బిజినెస్, సొంతంగా స్టార్టప్, ఒక దుకాణం పెట్టుకోవడానికి ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారం అందిస్తామన్నారు. అంతేకాకుండా మీ పిల్లలు ఎక్కడైనా చదువుతూ కెరీర్ కౌన్సెలింగ్, కోర్సెస్ నేర్చుకోవడానికి స్కిల్ డెవలప్ మెంట్ వంటి వాటిని ఇంప్రూవ్ చేసి వివిధ రంగాలలో రాణించడానికి కావలసిన సామర్థ్యాన్ని పెంపొందించడానికి తప్పకుండా వారికి సహకారం అందిస్తూ తోడ్పడతామని కలెక్టర్ అన్నారు. మీ పిల్లలను చదివించడంలో వారికి కెరీర్ నిర్మాణంలో కూడా మీకు కావలసిన కౌన్సిలింగ్ కు మార్గనిర్దేశాన్ని అందించడమే కాకుండా ప్రభుత్వ మార్గనిర్దేశాల మేరకు ఆర్థిక సహాయం కూడా అందిస్తామన్నారు. ఈసారి వీల్ ఛైర్లు, ట్రై సైకిళ్లు అందని వారికి తప్పకుండా తదుపరి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్ ఛైర్లు పంపిణీ చేసారు. కలెక్టర్ సఖి సెంటర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

### టీనీ ఇండియా టి20 వరల్డ్ కప్ విజయంపై డిసిసిబి ఛైర్మన్ ఎం సూర్యనారాయణ రెడ్డి అభినందనలు..

బద్వేలు. కోట్లాదిమంది భారతీయుల కలలను నిజం చేయడమే కాకుండా 2026 టి20 ప్రపంచ వరల్డ్ కప్ లో భారత జట్టు చాలా అద్భుతమైన విజయాన్ని సాధించి మూడోసారి ఛాంపియన్గా నిలిచిన సందర్భంగా సోమవారం డిసిసిబి ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి టీ20 టీం ఇండియాకు" ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు...అంతేకాకుండా 2007-2024 ప్రపంచ కప్పులను సైతం సొంతం చేసుకున్నాం భారత్ ఇప్పుడు తన ఖాతాలో 2026 టి20 ప్రపంచ కప్పును విజయం చేసుకుందన్నారు....టి20 మ్యాచ్ పూర్తికాగానే ప్రపంచ వేదికపై టీం ఇండియా సత్తా ఏమిటో వాళ్లకి చూపించి భారత్ విజయ పథకాన్ని ఎగరవేసిందని కొనియాడారు...ఈ క్రమంలో టి20 ఈ విజయం భారతదేశ యువతకు క్రీడలపై భవిష్యత్తులో ఎంతో ఉత్సాహాన్ని పెంపొందించేటట్టు కలిగిస్తుందని ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు

# ఏటూరునాగారం మండలం కు 8.5 కోట్ల CRR నిధులు మంజూరు




**ప్రజాబలం ప్రతినిధి:ఏటూరు నాగారం** తేది :09.03.2026శివపూర్. మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాలమేరకు,ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనలమేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న గారి ఆధ్వర్యంలో...

మంత్రి సీతక్క గారి చొరవతో ఇటీవల ఏటూరునాగారం మండలం కు 8.5 కోట్ల CRR నిధులు మంజూరైనటువంటి సీసీ రోడ్స్ & సైడ్ డ్రైనేజీ పనులలో భాగంగా...

ఏటూరునాగారం మండలం, శివపూర్ గ్రామం లో 80 లక్షల (CRR నిధులు)రూపాయలతో మంజూరైన నూతన సీసీ రోడ్లు & సైడ్ డ్రైనేజీ పనులను పలకాయ కొట్టి ప్రారంభించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...

శివపూర్ సీసీ రోడ్లు మరియు సైడ్ డ్రైనేజీ పనుల అభివృద్ధి అభ్యున్నతకై అధిక నిధులు మరియు మారుమూల గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న మంత్రివర్యులు సీతక్క గారి కృషి పట్ల అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు....

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ మహ్మద్,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,సర్పంచ్ జబ్బ సరోజ,మాజీ జూఘెం డైరెక్టర్ ఓ ఉపసర్పంచ్ వంగపండ్ల సరిత-రవి,వార్డు సభ్యులు దనసరి సుగుణ,రేగ సరిత,దనసరి సంధ్య,పెంచికల శిరీష,ఆత్మ డైరెక్టర్ దుబ్బాక రాకేష్ రెడ్డి,ఈసం బిక్షపతి,గ్రామ కమిటీ అధ్యక్షులు గద్దరాజు,రేగ సాగర్,నర్సక్క,గోగుపల్లి అధ్యక్షులు సుంకరి సుధాకర్,కల్తీ యాదగిరి, దనసరి చందు, కామల్ల కుమార్,ఈసం స్వామి,లక్ష్మణ్, ఈసం మహేష్,యాస నాగిరెడ్డి, వట్టం అమృత,జంగారెడ్డి,కన్నబోయిన సాంబరాజు,రామచందర్,ఒరే రవి,సత్యం తదితరులు పాల్గొన్నారు...

# మర్పల్లి కేజీబీవీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 9(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) రాష్ట్రశాఖ పిలుపు మేరకు కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని భోజన మర్పల్లి విరామ సమయంలో కెజిబివ మర్పల్లిఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి.రవి మాట్లాడుతూ కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయి రెండు దశాబ్దాలుగా వేతనాలు అరకొరగానే ఉన్నాయి వీరికి కనీస మూలవేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి యాదయ్య , సి ఆర్ పి పి మల్లేశం , తదితరులు పాల్గొనడం జరిగింది

# విద్యుత్ షాక్తోతో ఇద్దరు కూలీలు మృతి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 09 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని మ్యదరిపేట ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద విద్యుత్ షాక్ కు గురై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మ్యదరిపేటలో విషాదం నెలకొంది.ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద సోమవారం ఉదయం విద్యుత్ షాక్కు గురై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.పెట్రోల్ బంక్ నుంచి ఎత్తైన ఇనుప స్టాండ్ ను తీసుకెళ్లే క్రమంలో మెయిన్ లైన్ విద్యుత్ తీగలు స్టాండ్ కు తగలడంతో ఇద్దరు విద్యుత్ షాక్కు గురై మృతి చెందారు.మృతులు మదాపూర్ చెందిన చల్ల లక్ష్మీనారాయణ (45),వెల్గనూరు గ్రామం కు చెందిన చంద్రగిరి నాగరాజు(40) గా గుర్తించారు.ఇరువురు స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్నారు.ఇద్దరి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.బంకు నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని,నష్ట పరిహారం అందించాలని కోరుతూ మృతుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.ఎస్సై తహసీనుద్దీన్ ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి వివరాలు సేకరించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ,కలెక్టర్ గరిమ అగ్రవాల్





**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి - 09 (ప్రజాబలం ప్రతినిధి)**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో వివిధ క్రీడలు, రక్షణ, పలు రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను కీర్తిస్తూ చంద్రంపేటకు చెందిన వెల్ది రేఖ మూడు నెలల పాటు శ్రమించి రూపొందించిన నారీశక్తి చీరను కలెక్టర్ ఆవిష్కరించారు.అలాగే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం(టీడీఎఫ్) ఆద్వర్యంలో వనిత చేయూత.. మహిళా సాధికారత కింద ముస్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ అందించి.. వారికి సర్టిఫికెట్లు, కుట్టు మెషిన్లు కలెక్టర్ చేతుల మీదుగా అపెరల్ పార్క్ లో అందజేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుట్టు శిక్షణ పొందిన మహిళలు నేర్చుకున్న మెళకువలు ఉపాధి పొందడంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, టీడీఎఫ్ అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com